నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
శనివారం | ఏప్రిల్ 13, 2024 | www.navatelangana.com

నేడు మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్లమెంటరీ సమన్వయకర్తల సమావేశం

- హాజరుకానున్న పార్లమెంట్ ఇంచార్జి ఎస్ఏ. సంపత్ కుమార్
- జిల్లా కాంగ్రెస్ మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్

నవతెలంగాణ -మహబూబ్ నగర్

జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నేడు శనివారం ఉదయం 11 గంటలకు మహబూబ్ నగర్ పార్లమెంటరీ కాంగ్రెస్ సమన్వయకర్తల సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా కాంగ్రెస్ మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్ శుక్రవారం ఒక ప్రకటనలు తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎఐసిసి కార్యదర్శి, మహబూబ్ నగర్ పార్లమెంట్ ఇంచార్జి ఎస్ ఏ. సంపత్ కుమార్, మహబూబ్ నగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశిచంద్ రెడ్డి, పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యేలు హాజరవుతారని ఆయన తెలిపారు. సమావేశానికి పార్లమెంట్ పరిధిలోని అసెంబ్లీ సమన్వయకర్తలు పాల్గొనాలని అయన కోరారు.

యువకుడు అదృశ్యం



నవతెలంగాణ- జడ్చర్ల

జడ్చర్ల మండలం నాగసాల గ్రామానికి చెందిన బొగ్గు అశోక్ అనే యువకుడు ఏప్రిల్ ఒకటో తారీకు నుంచి కనబడుటలేదన్నారు. తల్లి అయినా బొగ్గు కవిత శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో కంప్లైంట్ ఇచ్చారు. చుట్టుప్రక్కల తెలిసిన బంధువుల ఇండ్లలో ఊళ్లల్లో వెతకగా ఆచూకీ లభించలేదు దానితో యువకుడి తల్లి బొగ్గు కవిత ఫిర్యాదు చేసింది. బొగ్గు అశోక్ కనిపించకపోయినా రోజు ఆకుపచ్చ తెలుపు డబ్బాలు గల షర్టు మరియు నల్లని పాయింట్ ధరించి ఐదు ఫీట్ల పొడవు ఉంటాడని తెలియజేసింది. యువకుడి తల్లి ఫిర్యాదు మేరకు ఎస్ఐ చంద్రమోహన్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నాడు. ఆచూకీ తెలిసినవారు 7995377478 నెంబర్ కి తెలియజేయాలని సూచించారు.

పరుగు పందెం క్రీడాకారుల ఎంపిక



మహబూబ్ నగర్ : ఈనెల 28వ తేదీన సూర్యాపేట జిల్లా లో జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి అంతర్ జిల్లాల పరుగు పందాల పోటీల కోసం జిల్లా కేంద్రంలో క్రీడాకారులు ఎంపిక కార్యక్రమం నిర్వహించినట్లు అథ్లెటిక్స్ సంఘం ప్రధాన కార్యదర్శి శరత్ చంద్ర తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని క్రీడామైదానంలో పరుగుల పందెం ర్యాలీని ప్రముఖ న్యాయవాది మాజీ అథ్లెటిక్స్ జిల్లా అధ్యక్షులు మనోహర్ రెడ్డి జెండా ఊపి పరుగుల పందెం ఎంపిక ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీలో 16 18 20 సంవత్సరాల లోపు ఉన్న బాల బాలికలు 100 మంది పాల్గొన్నట్లు వారు వెల్లడించారు. పూర్తిస్థాయి ఎంపిక కమిటీని త్వరలో వెల్లడిస్తామని వారు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆనందు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉడిత్యాలలో విగ్రహ ప్రతిష్ట



బాలానగర్ : బాలనగర్ మండల పరిధిలోని ఉడిత్యాల గ్రామంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన ఆలయ కమిటీ గ్రామ పెద్దలతో మాట్లాడుతూమహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీచందర్ రెడ్డి భారీ మెజార్టీతో గెలిపించాలని గ్రామస్తులను ఎమ్మెల్యే. కోరారు.బాలానగర్ మండలంలోని ఉడిత్యాల గ్రామంలో నిర్వహించిన రామ, లక్ష్మణ, సీత, ఆంజనేయ కుమారస్వాముల దేవుళ్ళ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గౌరవ జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి హాజరయ్యారు... సందర్భంగా ఎమ్మెల్యే దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ నాయక్. మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ. మల్లేష్ యాదవ్ .వి శరణమయ్య. రమేష్ గుప్తా తో పాటు పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఆరకటికలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



మిడ్జిల్ : కాంగ్రెస్ ప్రభుత్వం ఆరకటికలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి నామినేట్ పదులలో ఆరెకటికలకు కేటాయించాలని కులవృత్తినే నమ్ముకొని జీవిస్తున్న అరకటికలకు అన్ని రంగాలలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకోవాలని ఆరకటికల సంఘం రాష్ట్ర అధ్యక్షులు అశోక్ జీ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆరకటి సంఘం మండల అధ్యక్షులు నరేందర్ జీ తో కలిసి ఏర్పాటు చేసన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత ప్రభుత్వంలో కురుమ యాదవులకు గొర్లు ఇచ్చారని కులవృత్తినే నమ్ముకొని జీవిస్తున్న ఆరక టికలకు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఉచితంగా గొర్లు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. గొర్ల వ్యాపారం కోసం ఇతర గ్రామాలకు అరకటికలు మోటార్ సైకిల్ పై వెళ్లడంతో ఎంతోమంది రోడ్డు ప్రమాదాలకు గురై చనిపో తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరకటికలను ఆదు కుంటే పార్లమెంట్ ఎన్నికలలో ఆరకటికలు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తామని తెలిపారు.అనంతరం డిమాండ్లతో కూడినది పచ్చని పాలమూరు ఎంపీ అభ్యర్థి వంశీచందర్ రెడ్డి కి అందజేసినట్లు వారు తెలిపారు.కార్యక్రమంలో ఆరకటిక సంఘం గౌరవఅధ్యక్షులు ప్రకాష్ జీ, కాజా రాంజీ, రమేష్, నందీశ్వర్ జీ, రామోజీ ,మహేందర్ జీ ,నాగేష్ జీ, శివ పాల్గొన్నారు

కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే శ్రీరామరక్ష : వంశీ చందర్ రెడ్డి

నవ తెలంగాణ- మిడ్జిల్

మిడ్జిల్ మండలంలో కరుడుగట్టిన కాంగ్రెస్ కార్యకర్తలు బలంగా ఉన్నారని మిడ్జిల్ నాయకులు రేవంత్ రెడ్డిని జెడ్పిటిసిగా గెలిపించి ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగాడంటే మిడ్జిల్, ఊరుకొండ మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకుల పట్టుదల ఎంతో గొప్పదో చరిత్రనే చెప్తుందని మిడ్జిల్ మండలం నుండి ఎంపీ కి భారీ మెజార్టీతో గెలిపించాలని పాలమూరు ఎంపీ అభ్యర్థి వంశీ చందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మిడ్జిల్ మండల కేంద్రంలో మిడ్జిల్ మరియు ఊర్కొండ మండల ముఖ్య కార్యకర్తల సమావేశానికి పాలమూరు ఎంపీ అభ్యర్థి వంశీచందర్ రెడ్డి జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి , యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి పాల్గొని మాట్లాడారు. మిడ్జిలు ఊరుకొండ మండలాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారని వారు తెలిపారు. రానున్న రోజుల్లో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్లమెంట్ ఎన్నికల్లో కష్టపడి పనిచేసిన వారికి టికెట్ల కేటాయింపులు ప్రాధాన్యత ఉంటుందన్నారు.ఉమ్మడి మిడ్జిల్ మండలాల నుంచి భారీ మెజార్టీ వచ్చేలా బాధ్యత మీరు తీసుకోండి. మీ ఉమ్మడి మండలానికి కావలసిన అభివృద్ధి కోసం మేము ఎక్కువ నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తానని తెలిపారు.నా యొక్క గెలుపు బాధ్యత ఉమ్మడి మిడ్జిల్ మండలంలోని ప్రతి కార్యకర్త తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మిడ్జిల్ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి, ఊరుకొండ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకటయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసిలు గౌస్ రబ్బాని భీమయ్య గౌడ్, వీరస్వామి మాదిగ, విజయ్ కుమార్, శంకర్ నాయక్, శ్రీనివాస్ నాయక్, ఎంపీటీసీ సభ్యులు మహమ్మద్ గౌస్నరసింహ, రాజారెడ్డి, మాజీ సర్పంచులు నిఖిల్ రెడ్డి, అనిల్ రెడ్డి, జంగయ్య, భాస్కర్ నాయక్, సాయిలు, వెంకటేష్ గౌడ్, జంగయ్య అశోక్ కుమార్, కృష్ణ యాదవ్, మల్లికార్జున్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, రమేష్ నాయక్ విజయ్ కుమార్, సత్యనారాయణ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, తిరుపతిరెడ్డి, శంకర్ నాయక్, గణేష్ నాయక్, ఉమ్మడి మండలాల చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



పాలమూరులో కరువు ఛాయలు

- గతేడాది కురిసింది నాలుగు నెలల్లో రెండు వర్షాలే
- ఈసారి వర్షాలు ఆలస్యం అయితే వలసలే శరణ్యం
- ఐదు జిల్లాలోనూ.. అడుగంటిన భూగర్భ జలాలు
- సాగు పనులు లేక ఉపాధి పనులకు పరుగులు



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

2000 సంవత్సరం తర్వాత అత్యల్ప వర్షపాతం నమోదయ్యింది 2023లోనే. గతేడాది ఆశించిన స్థాయిలో వర్షాలు లేక పాక్షికంగానే పంటలను సాగు చేశారు. 120 రోజుల్లో బాగా కురిసింది రెండు వర్షాలే. మరో రెండు సార్లు ముసురు వర్షంతో సరిపెట్టింది.వర్షాలు లేక శ్రీశైలం, జూరాల రిజర్వాయర్లు పూర్తి స్థాయిలో నిండలేదు. తాజాగా జూరాలలో 3 టిఎంసీల నీరు మాత్రమే ఉంది. శ్రీశైలంలో 34 టీఎంసీల నీరు మాత్రమే ఉంది. ప్రతి ఏటా ఎప్రిల్ వరకు లిఫ్టుల ద్వారా నీటిని నింపేవారు. ఈసారి డిసెంబరు చివరి నాటికే పంపింగ్ మోటార్లను నిలిపేశారు. నీళ్ల లేక పంటలు ఎండిపోవడంతో పాలమూరు మరోసారి కరువు కోరల్లో చిక్కుకునే అవకాశాలు ఉన్నాయి. వర్షాలు లేకపోవడం వల్ల పంటల దిగుబడి తగ్గింది. వ్యవసాయ కూలీలకు పనులు సైతం దొరకడం లేదు. పనులు లేక ఉపాధి కరువయ్యి జిల్లాలో 1985-87 నాటి పరిస్థితులు కనిపిస్తున్నాయి. నాగర్‌కర్నూల్ జిల్లాలో ఈసారి రబీ పంటలు పాక్షికంగానే సాగయ్యాయి. నీటి సౌకర్యం లేక మిర్చి, వరి పంటలను సాగు చేయకుండానే వదలిపెట్టారు. ఇక్కడ దుందుబీ నది వట్టి పోయింది. కేసరి సముద్రం నుండి వచ్చే వాగు ఎండిపోయింది. రిజర్వాయర్లను నింపకుపోవడం వల్ల సాగునీటికి బరోసా లేక పంటలను సాగు చేయలేదు. మహబూబ్‌నగర్ జిల్లాలో దయనీయ పరిస్థితులు ఉన్నాయి. ఇక్కడ ఐదు వందల ఫీట్ల వరకు బోరు బావులు తవ్వినా... నీరు రావడం లేదు. అధికారిక లెక్కలప్రకారం 12 మీటర్ల లోతకు భూగర్భ జలాలు పడిపోయాయని అధికారులు లెక్కలు చెబుతున్నారు. ఈ సారి రబీకి కోయిల్‌సాగర్ నీటిని సాగుకు వదలడం లేదు. ఇక వనపర్తి జిల్లా కేంద్రానికే తాగునీటి ఎద్దడి ఏర్పడింది. వారంలో మూడు సార్లు మాత్రమే తాగునీటిని వదలు తున్నారు. నారాయణపేట పరిస్థితి మరీ దారు ణంగా ఉంది. ఇక్కడ ఎటువంటి సాగునీటి వనరులు లేవు. ఇప్ప టికే వలసల జిల్లాగా ఉన్న నారాయణపేట నుండి ఈసారి మరింత మంది వలసలు పోయే అవకాశాలు ఉన్నాయి. గద్వాల లోనూ... గతేడాది అత్యల్పంగా వర్షపాతం నమోద య్యింది. జూరాల నీరు సైతం లేక ఈ జిల్లాలో సీడ్ సాగుకు సమస్యగా ఏర్పడింది. నీరు లేక వర్షాలు సకా లంలో రాక సీడ్ పత్తిపై తీవ్ర ప్రభావం పడే అవ కాశాలు ఉన్నాయి.



పాలమూరులో కరువు ఛాయలు కమ్ముకుంటున్నాయి. గతేడాది నాలుగు నెలల వర్షాకాలంలో రెండు వర్షాలే కురిసి సాధారణ వర్షపాతం నమోదయ్యింది. ఐదు జిల్లాలో వర్షపాతం నమోదు కాకపోవడంతో భూగర్భ జలాలు అడుగంటిపోయాయి.5వందల ఫీట్ల వరకు బోరు బావులు తవ్వినా..చుక్క నీరు రావడం లేదు. సాగు నీరు లేక వ్యవసాయ పనులు నడవక అనేక మంది రైతులు కూలీలు ఉపాధి పనులకు వెళ్తున్నారు. వర్షాధార పరిస్థితులు చూస్తే.. ఈ ఏడాది 1986 -87 నాటి కరువు పరిస్థితులు వస్తాయేమోనని జిల్లా ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సాగు తాగునీటి విషయంలో జిల్లా అధికారులు అప్రమతంగా ఉండి ఎటువంటి ఘటనలు జరగకుండా జాగ్రతలు తీసుకోవాలని పలు పార్టీల నాయకులు కోరుతున్నారు.



కరువు పరిస్థితుల నుండి ప్రజలను కాపాడాలి



జిల్లాలో కరువు పరిస్థితులు అలుముకున్నాయి. గతేడాది వర్షాలు రాలేదు. ముఖ్యంగా వర్షాబావ పరిస్థితులు చూస్తే.. 1986-87 నాటి కరువు పరిస్థితులు గుర్తుకు వస్తోంది. కరువు బారిన పడకుండా ప్రజలను ప్రభుత్వమే చర్యలు తీసుకోవాలి. ఉపాధి సౌకర్యం కల్పించాలి. క్రమం తప్పు కుండా కూలీ డబ్బులు చెల్లించాలి. వర్షాలు పడేవరకు ప్రజలకు ప్రత్యేక సౌకర్యాల ద్వారా వారికి బరోసా కల్పించాలి.

ఎ. రాములు,
సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి, మహబూబ్‌నగర్

ప్రాధాన్యత కోల్పోతున్న మీడియా



నవతెలంగాణ- మహబూబ్ నగర్

సమాజంలో ఒకప్పుడు మీడియాకు ఎంతో ప్రాధాన్యత ఉండేదని క్రమంగా తగ్గుతుందని ప్రముఖ న్యాయవాది బెక్కెం జనార్ధన్ అన్నారు. శుక్రవారం తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం ఆధ్వర్యంలో వాగ్దేవి జూనియర్ కాలేజీ న్యూటన్ యందు తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం జిల్లా కార్యదర్శి వి.కురుమూర్తి అధ్యక్షతన న్యూస్ క్లిక్ డైరెక్టర్ ప్రబీర్ పుర్కాయస్థ అలుపెరుగని పోరాటం ఎమర్జెన్సీ నుండి నేటి దాకాలి అనే పుస్తకాన్ని ప్రముఖ న్యాయవాది బెక్కెం జనార్ధన్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ బెంగాల్ రాష్ట్రానికి చెందిన ప్రబీర్ పుర్కాయస్థ ప్రింట్ మీడియాకు ఒకప్పుడు ఉన్నంత ప్రాధాన్యత ఇప్పుడు లేదని గ్రహించి న్యూస్ క్లిక్ పేరుతో ఒక ఆన్లైన్ వార్తా సంస్థను స్థాపించారు. మహారాష్ట్రలో జరిగిన రైతాంగ లాంగ్ మార్చ్ , ఢిల్లీ నగరంలోని ఏడాదికి పైగా కొనసాగిన రైతాంగ ఉద్యమాలను ప్రచారం చేయడంలో ఆన్లైన్ న్యూస్ క్లిక్ అద్వితీయమైన పాత్రను పోషించిందన్నారు. ప్రతి ఒక్కరికి సమానత్వం ప్రతి ఒక్కరికి న్యాయం అన్న సూత్రాన్ని దృఢంగా నమ్మి ప్రాబీర్ పని చేసారు.మొదటి ఎమర్జెన్సీ లో మీసా చట్టం ఉంటే ఇప్పుడు అప్రకటిత ఎమర్జెన్సీలో ఉపా చట్టం వచ్చిందని ఈ పుస్తకము మనకు తెలియజేస్తుందన్నారు. నిజాయితీగా పనిచేస్తున్న న్యూస్ క్లిక్ కార్యాలయం పైన ప్రబీర్ నివాసం పైన దాడి చేసి సోదాలు నిర్వహించి అన్ని పరికరాలను స్వాధీనం చేసుకొని ప్రబీర్ ను అక్రమంగా అరెస్టు చేసి జైల్లో పెట్టిందన్నారు. మన లౌక్యతత్వం, సంస్కృతి, విద్య, సైన్సు, వార్తసంస్థ ల మీద భౌ ముఖ దాడి జరుగుతుందన్నారు. ఈ పుస్తకాన్ని చదివి పోరాట స్ఫూర్తిని పొందాలని అన్నారు. ఎఐకెస్ రాష్ట్ర నాయకులు ఏ.రాములు మాట్లాడుతూ రాజ్యాంగం పైన ప్రజాస్వామ్య పునాదుల పైన జరుగుతున్న ఈ దాడి పట్ల ప్రగాఢమైన నిబద్ధమైన ఆందోళనతోనే తన వ్యక్తిగత జీవన యానాన్ని చెబుతూనే ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా సమకాలిన సంఘటన వివరించేలాగా ఈ పుస్తకం ఉందన్నారు. కనుక ఈ పుస్తకాన్ని ప్రతి ఒక్కరు కొని చదివి స్ఫూర్తిని పొందాలని విజ్ఞప్తి చేశారు. భారత లౌకిక ప్రజాస్వామ్య హక్కులను నిలబెట్టుకోవడానికి ప్రతి ఒక్కరు ఉద్యమ బాట పట్టాలని అన్నారు. సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్ , అఖిలభారత శాంతి సంఘీభావ సంస్థ రాష్ట్ర నాయకులు ఆర్ రామ్ రెడ్డి, జెవీవీ జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిటిజన్ ఫోరం జిల్లా అధ్యక్షులు జగపతిరావు, లాయర్స్ ఉపాధ్యాయ సంఘం జిల్లా నాయకులు ఇతర ప్రజాసంఘాల నాయకులు అభ్యుదయవాదులు ప్రజాస్వామ్యవాదులు లౌకికవాదులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా : ఎమ్మెల్యే

నవతెలంగాణ -మిడ్జిల్



కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని నా ఎమ్మెల్యే గెలుపుకు కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తను నాగుండెల్లో ఉంచుకుంటానని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు. జడ్చర్ల ఎమ్మెల్యేగా అనిరుద్ రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందినందుకు , మిడ్జిల్ నుండి జెడ్పిటిసిగా గెలిచి తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా అయిన రేవంత్ రెడ్డి కోసం మండలంలోని బైరంపల్లి గ్రామానికి చెందిన యాదగిరి పాదయాత్రను ఎమ్మెల్యే ప్రారంభించారు. సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ పది సంవత్సరాలు గత ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ఎంతో ఇబ్బందుల గురిచేసారని ఆయన పారిపోకుండా ప్రజల కోసం నిరంతరం పోరాటం చేస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకురావడానికి ఎంతో మంది కాంగ్రెస్ కార్యకర్తలు పని చేశారని తెలిపారు. కార్యక్రమంలో గౌస్ రబ్బాని, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి, మిడ్జిల్ ఎంపీటీసీ సభ్యులు, మహమ్మద్ గౌస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయిలు, మల్లికార్జున్ రెడ్డి, ప్రేమ్‌రాజు, రమేష్ రావు, మున్ననూర్ మాజీ ఉప సర్పంచ్ భూదేవి వెంకటయ్య, కృష్ణ యాదవ్ ,బంగారు, జగన్ సోషల్ మీడియా మండల అధ్యక్షులు శివపాల్గొన్నారు.

నేడు వామపక్షాల జిల్లా సదస్సు



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

బిజెపి పార్టీ మతతత్వ కార్పోరేట్ విధానాలకు వ్యతిరేకంగా వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఈ నెల 13వ తేదీన జిల్లా సదస్సు నిర్వహిస్తున్న వామపక్ష పార్టీల నాయకులుతెలిపారు. శుక్రవారం సీపీఐ(ఎం) , సిపిఐ, సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీల జిల్లా కమిటీల ఆధ్వర్యంలో సీఐ టీయూ జిల్లా కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి. రాములు, సీపీఐ జిల్లా కార్యదర్శి బాలకృషన్, సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి సిహెచ్ రామచందర్ మాట్లాడుతూ. ప్రధానంగా బీజేపీ మతతత్వ కార్పొరేంట్ విధానాలను నిరసిస్తూ ఈ సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. బీజేపీ అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఓడించాలన్నారు.

బిజెపిని గద్దదింపాలని జరిగే సదస్సులో సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు భూపాల్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల మల్లేష్, సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కృష్ణ ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా హాజరై తున్నారని వారు తెలిపారు. వామపక్ష పార్టీల కార్యకర్తలు సానుభూతిపరులు అధిక సంఖ్యలో పాల్గొని సదస్సును జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు ఇందులో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సీని యర్ నాయకులు కిల్లె గోపాల్ ,నాయకులు నల్లవెల్లి కురుమూర్తి, చంద్రకాంత్, సిపిఐ నాయకులు రాము తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం..



నవతెలంగాణ రాజాపూర్

రాజాపూర్ మండలంలోని తిర్మలపూర్ గ్రామ పంచాయతీకు చెందిన ఇక్కి వెంకటయ్య(40) అనారోగ్యంతో మరణించారు. మృతికి సంతాపం తెలిపిన బీఆర్ఎస్ యూవనేత చించోడ్ అభిమన్యు రెడ్డి గారు. అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అభిమన్యు యువసేన మండల్ అధ్యక్షులు రామకృష్ణ గౌడ్, ఇస్తారయ్య శ్రీహరి, సురేందర్ రెడ్డి, మేకల బాలయ్య, జంగయ్య, కొత్త జంగయ్య, వెంకటయ్య నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పడకేసిన ప్రత్యేకాధికారుల పాలన

- గ్రామాల్లో లోపించిన పారిశుద్ధ్యం
- గ్రామాల్లో అధికారుల పర్యటనలు కరువు
- పట్టించుకొని పాలకులు

నవతెలంగాణ-గండీడ్

గండీడ్ మండలంలోని చిన్న పంచాయతీల్లో రెండు రోజులకు ఒకసారి ట్రాక్టర్ ను చెత్త సేకరణకు తిప్పడం వలన పల్లెల్లో రోడ్లపై చెత్తను శుభ్రం చేయకపోవడంతో రోడ్లు అధ్వానంగా మారాయని గ్రామస్తులు వాపో తున్నారు. పారిశుధ్యంపై అధికారుల పర్యవేక్షణ కోరవడటంతో ప్రజలు సతమతమవుతున్నారు.

భారంగా విధులు నిర్వహణ

ఈ ఏడాది జనవరి నెలాఖరుకు గ్రామాల్లో ఐదు సంవత్సరాల సర్పంచుల పదవీకాలం గడువు ముగియడంతో ప్రభుత్వం ప్రత్యేకాధికారుల పాలనకు శ్రీకారం చుట్టింది.ఒక్కో అధికారికి మూడు,నాలుగు పంచాయతీల్లో పాలనను పర్యవేక్షించడం రోజువారీగా సాధ్యం కాకపోవడం, కనీసం వారానికోసారైనా ఆయా గ్రామాల్లో పర్యటించలేకపోతున్నారు.దీనికి తోడు వీరికి సొంత శాఖల విధులు ఉంటాయి.ఉన్నత అధికారులతో సమీక్షలు, సమావేశాలకు హాజరు కావాలి.ఇటీవల లోక్ సభ ఎన్నికల నగారా మోగడంతో సెక్టోరియల్,సిట్టింగ్ స్క్వాడ్,ఫ్లయింగ్ స్క్వాడ్,బాధ్యతలు మోయాల్సి వస్తుంది.కొందరు సాకులు చెప్పి విధులకు డుమ్మా కొడు తున్నారు. ఇంకొందరు ప్రత్యేక విధుల పేరిట పూర్తి సమయం కేటాయించడం లేదనే ఆరోపణలు వినిపి స్తున్నాయి. గ్రామాల్లోకి పంచాయతీ కార్యదర్శులు ఇలా వచ్చి అలా వెళ్ళిపో తున్నారు. ఇంటి పన్ను వసూలు తప్ప, పారిశుధ్య నిర్వహణపై దృష్టి లేదని ప్రజల నుండి విమర్శలు వినిపి స్తున్నాయి.ఇప్పటికైనా ప్రజా సమస్యలను వెంటనే పరిష్క రించాలని గ్రామస్తులు,వివిధ ప్రజా సంఘాల నాయకులు కోరారు. ప్రత్యేక విధుల కేటాయింపు గ్రామాల అభివృద్ధికి కృషిచేయాలని కోరారు.

పల్లెల్లో ప్రత్యేకాధికారుల పాలన పడకేసింది. మండలంలోని 27 గ్రామపంచాయతీలో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతుంది.ఒక్కో అధికారికి మూడు నాలుగు పంచాయతీల బాధ్యతలు అప్పగించడం వలన వారు చుట్టపు చూపుగా పల్లెల్లో పర్యటిస్తు ఉండటంతో పల్లెల్లో పారిశుద్ధ్యం కరువైంది.మేజర్ గ్రామపంచాయతీలో ఇద్దరు ముగ్గురు పారిశుద్ధ్య కార్మికులు, చిన్న గ్రామ పంచాయతీలకు మల్టీపర్పస్ కార్మికున్ని నియ మించడంతో పల్లెల్లో చెత్త సేకరణ, రోడ్లు శుభ్రం చేయడం వంటి పనులు మల్టీపర్పస్ కార్మికులు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహారిస్తున్నారని తెలిపారు



మాజీ ఐఏఎస్ అధికారికి కృతజ్ఞతలు

- తెలంగాణ వాల్మీకి సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్ననాయుడు
- అయోధ్య రాముడికి బంగారు రామాయణం కానుక

నవతెలంగాణ -వనపర్తి

అయోధ్య రామాలయానికి బంగారు రామాయణ గ్రంథాన్ని కానుకగా అందజేసిన మధ్యప్రదేశ్ కు చెందిన విశ్రాంత? ఐఏఎస్? అధికారి లక్ష్మీనారాయణ్ కు తెలంగాణ రాష్ట్ర వాల్మీకుల తరఫున తెలంగాణ వాల్మీకి సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు శుక్రవారం ఒక ప్రకటనలో ధన్యవాదాలు తెలిపారు. భారతదేశానికి కూడిన రామాయణము హిందూ ధర్మము చరిత్రలో మహా పుణ్యకవి, ఆదర్శ మూర్తి కోదండ రాముని చరిత్రను రాసిన మహర్షి వాల్మీకి అని ఆయన కొనియాడారు. రామాయణ గ్రంథంలో 24,000 శ్లోకాలు ఉన్నాయని, దానిలో 500 బంగారము పేజీలు, 10902 శ్లోకాలు పొందుపరిచినట్లు ఆయన పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం మహర్షి వాల్మీకి జయంతిని జాతీయ పండుగ దినంగా ప్రకటించాలన్నారు. అలాగే రామాయణం గ్రంధాన్ని స్కూల్ పాఠ్యాంశంలో చేర్చాలన్నారు. అలాగే అన్ని గవర్నమెంట్ ఆఫీస్లో మహర్షి వాల్మీకి చిత్రపటాన్ని ఏర్పాటు చేయాలని, వాల్మీకి బోయలను ఎస్టి జాబితాలో పునరుద్ధరించాలని ఆయన కోరారు.

కాంగ్రెస్‌లో చేరిన ఎనికి తండా మాజీ సర్పంచ్ వార్డు సభ్యులు

నవ తెలంగాణ -వనపర్తి



వనపర్తి జిల్లా ఖిల్లా ఘణపురం మండలం ఎనికితండా గ్రామానికి చెందిన పలువురు బి ఆర్ ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రాజు నాయక్, వార్డు మెంబర్లు హీరలాల్, మాన్యల తోపాటు గ్రామానికి చెందిన పలువురు నాయకులు కార్యకర్తలు పార్టీలో చేరారు. హైదరాబాదులోని సాయి చరణ్ రెడ్డి గారి నివాసం వద్ద జరిగిన ఈ చేరికల కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే గౌరవ తూడి మేఘా రెడ్డి వీరికి కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో సమర్థవంతంగా పనిచేయాలని పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఎమ్మెల్యే వారికి సూచించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు సోలిపురం రవీందర్ రెడ్డి, ఖిల్లా ఘనపురం మాజీ ఎంపీపీ క్యామ వెంకటయ్య, వెంకట్రావు, మాజీ సర్పంచ్ సతీష్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు వసతులు కరువు

- వ్యవసాయ సంఘం జిల్లా కార్యదర్శి మేకల ఆంజనేయులు



నవతెలంగాణ -వీపనగండ్ల

ఉపాధి కూలీలకు వసతులు కరువయ్యాయని వ్యవసాయ సంఘం జిల్లా కార్యదర్శి మేకల ఆంజనేయులు అన్నారు. మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామంలో ఉపాధి పని ప్రదేశంలో ఉపాధి కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధి పనులు చేసే ఐదు వారాలైనా కూలీలకు డబ్బులు రాలేదన్నారు. మూడు వారాల నుంచి ష్లే స్లిప్పులు రావడంలేదని ప్రదేశంలో ప్రతికూలికి మంచినీళ్ల ఇవ్వాల్సింది ఉన్న గ్రామపంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యం చేయడం జరుగుతుందన్నారు. పని ప్రదేశంలో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, కూలీలకు నీడనిచ్చే టెంట్ల ఏర్పాటు చేయడం లేదన్నారు. కూలికి 200 రోజులు పని దినాలు కల్పించి కొలతలతో నిమిత్తం లేకుండా 600 రూపాయలు ఇవ్వాలని మెట్లను తిరిగి పునరుద్ధించాలని డిమాండ్ చేశారు. సమ్మర్ అలవెన్స్ ఇవ్వాలని, డిమాండ్ చేశారు. పని ప్రదేశంలో కూలీలు ఏదైనా ప్రమాదానికి గురి అయితే ఐదు లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు . కూలీలకు చెల్లించాలన్నారు చెల్లించాలన్నారు కేంద్ర ప్రభుత్వం ఉపాధి పథకానికి నిధులు తగ్గించి, పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నుతుందన్నారు. తక్షణమే ఉపాధి కూలీల సమస్యలను పరిష్కరించాలని లేకుంటే కూలీలను సమీకరించి ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

మల్లురవిని ఎంపిగా గెలిపిద్దాం

- అభివృద్ధిలో ముందు వరసలో ఉందాం
- దేవని సతీష్‌మాదిగ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి



మల్లురవిని ఎంపిగా గెలిపించి తెలంగాణలోనే నాగర్‌కర్నూల్ పార్ల మెంటు నియోజక వర్గాన్ని ముందు వరసలో నిలబెడదామని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దేవని సతీష్‌మాదిగ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన నవతెలంగాణతో మాట్లాడారు. ఇప్పటి నాగర్‌కర్నూల్ నియోజకవర్గం నుండి ఐదు సార్లు మాదిగలను ఎంపిగా గెలిపించామని ఈసారి సీనియర్ రాజకీయ నాయకులు పిలిస్తే.. పలికే మల్లు రవికి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. వరంగల్ స్థానం ఎస్సీలకు కెటాయించి నప్పటికీ అక్కడి నుండి బైండ్ల సమాజిక వర్గానికి చెందిన కావ్యకు అవకాశం ఇచ్చారు. ఇప్పుడామెను గెలిపించాల్సిన గురుతర బాద్యత మనపై ఉందని గుర్తు చేశారు. పెద్దపల్లి ఎంపి స్థానంను 2019లో వికారబాద్‌కు చెందిన చంద్రశేఖర్ మాదిగకు అవకాశం ఇచ్చారు. ఈసారి గడ్డం వంశీకృష్ణమాలకు టికెట్ ఇచ్చారు. ఈ మూడు సీట్లలో ఎంపీలను కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియాగాంధికి కానుకగా పంపాలని ఆయన పిలుపు నిచ్చారు. గత పదేళ్లలో కేంద్రంలో ఉన్న బీజేపీ రాష్ట్రంలో ఉన్న బీఆర్ఎస్ చేసిన నిర్వాకం ఏమిటో ఒక్కొక్కటి బయట పడుతుంటే వారి పారదర్శక పాలన ఏమిటో అర్థం అవుతుందన్నారు. రాష్ట్రంలో ఫోన్ టాంపరింగ్, కాళేశ్వరం కుంగడం వంటివియ వారి అప్రజాస్వామికానికి నిదర్శనం అన్నారు. ఇక కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపి పదేళ్ల కాలంలో ఏ ఒక్క హామీ నిలబెట్టుకోకుండా మళ్లీ ఓట్లు ఏలా అడుగుతారని ప్రశ్నించారు.అందుకే లౌకిక విధానాలకు కట్టుబడి ఉన్న కాంగ్రెస్‌ను తెలంగాణలో 15 సీట్లకుపైగా గెలిపించి కేంద్రంలో రాహుల్ గాంధిని పిఎం చేద్దామని ఆయన పిలుపు నిచ్చారు.

పల్లెల్లో కానరాని ఎన్నికల ప్రవర్తన నియమావళి

- వాల్ రైటింగ్ లపై దృష్టి పెట్టని పంచాయతీ కార్యదర్శులు,ప్రత్యేకాధికారులు

నవతెలంగాణ-గండీడ్

లోక్‌సభ ఎన్నికల కోడ్ అమలైన వెంటనే గ్రామాల్లో రాజకీయరాతలు, వాల్ పోస్టర్లు,ఫ్లెక్సీలను తొలగింపు కార్యక్రమం చేపట్టారు. కానీ అధికార యంత్రాంగం మండలంలోని గ్రామాల్లో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన వారాలు గడుస్తున్నప్పటికీ కొందరు అధికారుల్లో మాత్రం పట్టింపు కరువైందనే చెప్పుకోవచ్చు.అధికారుల నిర్లక్ష్యానికి గ్రామాల్లోని గోడలపై, విద్యుత్ స్తంభాలపై,వాల్ రైటింగ్ లు,పోస్టర్లు దర్శనమిస్తున్నాయి.గ్రామాల్లోని పంచాయతీ కార్యదర్శులు మొదలుకొని, ప్రత్యేకాధికారి,మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ టీం సభ్యులు,సీ-విజిల్ మొబైల్ టీం అధికారులు సైతం ఆ వాల్ రైటింగ్,వాల్ పోస్టర్లపై దృష్టి సారించకపోవడం గమనార్హం.మండలంలోని రుసుంపల్లి, చిన్నవార్వాల్,తదితర గ్రామాల్లో విద్యుత్ స్తంభాలపై గోడలపై వాల్ రైటింగ్ లు, పోస్టర్లు ఇందుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి.మొబైల్ టీం సభ్యులు సైతం ఆయా గ్రామాల్లో పర్యటిస్తున్న వాల్ పోస్టర్లను, పట్టించుకోకుండానే ప్రయాణం సాగిస్తున్నట్లు తెలుస్తుంది.వాల్ పోస్టర్లు రహదారి పై ఉన్న స్తంభాలకు ఉన్నప్పటికీ అధికారులకు మాత్రం ఆ వాల్ పోస్టర్లు కానరాకపోవడం విడ్డూరంగానే ఉందని పలువురు విమర్శిస్తున్నారు. మండల అధికారులు సైతం మండలంలోని గ్రామపంచాయతీలపై దృష్టి సారించకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ఇప్పటికైనా అధికారులు మేల్కొంటారా లేకపోతే ఎన్నికలు ముగిశాకనే అధికారులు గుర్తిస్తారనేది ప్రశ్నార్థకంగా మారింది.అధికార యంత్రాంగం పనితీరు ఈ వాల్ పోస్టర్లపై దృష్టి సారించినట్లు కానరావడం లేదు. ఎన్నికల కోడ్ లోనే పనిచేయని అధికారులు ఎన్నికల్లో ప్రభావం ఎలా ఉంటుందో అని పలువురు బహిరంగంగానే విమర్శిస్తున్నారు.



28 ఏళ్లకే పెచ్చులుడుతున్న భవనం..!

- వర్షాకాలం వచ్చిందంటే వర్షపు నీరే..
- మరమ్మతులు చేయాలి
- సదుపాయాల గురించి నివేదిక ఇవ్వాలని ఆస్పత్రి సిబ్బంది సూచించిన పట్టించుకొని పాలకులు
- రోగులు మంచంపై ఉండగా పెచ్చులు ఊడి పడిన వైనం
- కొత్త భవనం ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రి ప్రస్తుతం నిర్వహిస్తున్న ఆస్పత్రి భవనం 28 ఏళ్లకే పెచ్చులు ఊడుతుంది, కిటికీలపై భాగం(సబ్జా) వూడి పడుతున్నది. దీనితో ఇందులో నిర్వహించే వైద్య సిబ్బంది, రోగులు భయంతోనకు గురి అవుతున్నారు. భవన నిర్మాణాలు గతంలో నిర్మించిన వాటికి ఏళ్లనాటివి చరిత్రలో చిన్నంగా ఉంటాయి ,కానీ ఇట్టి ఆసుపత్రి మాత్రం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో 17 మార్చి 1996లో అప్పటి హెూంశాఖ మంత్రి ఏ మాధవరెడ్డి ఇట్టి ఆసుపత్రి ప్రారంభించారు. ఈ ఆసుపత్రి ప్రారంభ సమయంలో అప్పటి ఎమ్మెల్యే కీర్తిశేషులు కే.దయాకర్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నారు. ప్రారంభంలో





"మరమ్మత్తులపై దృష్టి పెట్టాం"

ఆసుపత్రి లో భవనం గురించి ఇటీవల శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్ సందర్శించారు, వారికి కావలసిన సమాచార ఇచ్చారు. . మరమ్మతులు నిర్వహించేందుకు చొరవ తీసుకుంటాము."

బి హరి నారాయణ,
ఆస్పత్రి సూపర్‌డెంట్ ఆత్మకూర్

కొంతకాలం పాత భవనంలో నుంచి కొత్త భవనాలకు మార్చకుండా కొన్ని సంవత్సరాల తర్వాత మార్చడం జరిగింది. పాత భవనాన్ని పూర్తిగా తొలగించడం జరిగింది. అయితే భవనంలో వర్షాకాలం వచ్చిందంటే చాలు అక్కడక్కడ వర్షపు నీరు కారుతుంది ,అని ఇబ్బంది తెలియజేస్తున్నారు. కావున మరమ్మతులు నిర్వహించి, పక్కనే గల ఖాళీ స్థలంలో కొత్త భవనం నిర్మించవలసిన అవసరం ఉంది. ఇట్టి భవనం విషయంపై నెలరోజుల క్రితం స్థానిక శాసనసభ్యులు వాకిటి శ్రీహరి, జిల్లా కలెక్టర్ నందలాల్ పవర్, సందర్శించి కావలసిన సదుపాయాల గురించి నివేదిక ఇవ్వాలని ఆసుపత్రికి సూచించగా, నివేదికలు కూడా సమర్పించడం జరిగింది కానీ ఇప్పటివరకు ఎలాంటి పనులు ప్రారంభం కాలేదు.కేవలం పోస్టుమార్టం గది మాత్రం మరమ్మతులు కొనసాగుతున్నాయి. కొన్ని సందర్భాల్లో రోగులు మంచంపై ఉండగా పెచ్చులు ఊడి పడిన సందర్భాలు ఉన్నాయి, అదేవిధంగా అక్కడక్కడ పెచ్చులుడుతున్నాయి మరియు వర్షపు నీరు కూడా కారుతుంది, కావున తాత్కాలికంగా మరమ్మతులు చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది, అదేవిధంగా ఈ ఆసుపత్రికి గతంలో నుండి అధిక సంఖ్యలో రోగులు వస్తూ ఉంటారు ,ఎందుకనగా గతంలో ఆత్మకూరు పట్టణం తాలూకా కేంద్రంగా పేరుగాంచినది కావున అధిక సంఖ్యలో రోగులు వస్తారు, కావున మరమ్మతులు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు..



రెడీమేడ్ పాలతో అనారోగ్యం

- తగ్గుతున్న పశుసంపద
- పేరుగుతున్న ప్యాకెట్ పాల డిమాండ్
- పాలలో 70 శాతం కల్తీ ఉన్నట్లు గుర్తించిన ప్రభుత్వం

రోజుకు ఉదయం లేచినప్పటి నుండి రాత్రి పడుకునే వరకు, చిన్న పిల్లలనుండి ముసలి వారి వరకు టీ కాఫీలు తాగటం సహజం. అయితే ఇటీవల సహజపాలు తగ్గి పాల ప్యాకెట్ల వినియోగం పెరిగింది .దీనితో ప్రజలు అనారోగ్య పాలు అవుతున్నారు.

నవతెలంగాణ- ఆత్మకూరు

ఇదివరకు సహజమైన పాలు గ్రామాలలో పాలకొరకు ప్రత్యేకంగా గేదలను పెంచి వారు ,రాను రాను గేదేలను పెంచే వారి సంఖ్య తగ్గిపోయింది. గ్రామాలలో తగ్గిపోవడం పట్టణాలలో పూర్తిగా తగ్గిపోయింది, దీనితో కత్రిమ పాలు, రెడీమేడ్ పాల ప్యాకెట్ల డిమాండ్ విపరీతంగా పెరిగింది. ప్యాకెట్ పాలలు అధిక శాతం కెమికల్స్., పైకి చూడటానికి ప్యాకెట్ పాలలో పాల మాదిరే





కనిపిస్తాయి ,కానీ దానిలో చారెడు చక్కెర ,దోసెడు యూరియా, పావు లీటర్ మంచి నూనె ,కొంత సర్ఫ్ ,అర లీటర్ అసలు పాలు ,20 లీటర్ల మంచినీరు కలిపి కత్రిమ పాలను తయారు చేస్తారు. కత్రిమ పాలు తయారు చేసే విధానంలో హైడ్రోజన్ ఫిరాక్సైడ్ వలన పాల స్వచ్ఛత కోసం కలుపుతారు, దీనివలన జీర్ణసంబంధమైన వ్యాధులు వస్తాయి ,అల్సర్లు వచ్చే అవకాశం ఉంది. అదేవిధంగా ఇట్టి పాలు విరిగిపోకుండా ఉండేందుకు డీటర్జంట్ పౌడరు వాడుతారు ,అదేవిధంగా మంచి రుచి ఉండటం కోసం బోరిక్ యాసిడ్ అనే రసాయనాన్ని కలుపుతారు. అదేవిధంగా ఇట్టి పాలు కుళ్ళిపోకుండా ఉండేందుకు అమోనియం సల్ఫేట్ వాడతారు, వెన్న శాతం పెరిగేందుకు యూరియాను వాడుతారు . ఇట్టి పాలు చిక్కదనం కోసం మొక్కజొన్న పిండిని కలుపుతారు. ఈ విధంగా కత్రిమ పాలను తయారు చేస్తారు. అదేవిధంగా వివిధ గ్రామాలు పట్టణాల నుంచి సహజపాలు తీసుకువచ్చే డైరీ ఫారాలు వాటిని డైరీ ఫారం లో వేడి చేసి ప్యాసలైజేషన్ చేసి వివిధ ప్యాకెట్లు నింపి సరఫరా చేస్తారు.

టీ స్టాలలో సహజపాలు వినియోగించాలి.



నేను ప్రతిరోజు ఉదయం నుంచి రాత్రి వరకు దాదాపు పది టీ లు తాగుతాను. నాకు టీ ఎక్కువ తాగే అలవాటు కావున టీస్టాల్ లో సహజపాలు వినియోగించాలి.

బిఆంజనేయులు, ఆత్మకూరు.

జీర్ణకోశ వ్యాధులు వస్తాయి.



సహజ పాలు శ్రేష్ఠమైనవి, బర్రెపాలు మంచివి,ప్యాకెట్ పాలలో పౌష్టికాహారపు కలిగే కార్బోహైడ్రేట్లు తక్కువగా ఉంటాయి. వీటి వలన గ్యాస్ ట్రబుల్ ,జీర్ణ కోశ వ్యాధులు వచ్చే అవకాశం ఉంటాయి.

బి డాక్టర్ రాఘవేందర్, ఎండి ఆత్మకూరు



మాల మాదిగలు ఒక్కటై ఆర్‌ఎస్పిని గెలిపించాలి..!

బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గోరటి సూరి!!

నవతెలంగాణ-
నాగర్ కర్నూల్ రూరల్



నాగర్ కర్నూల్ జిల్లా లోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన బహుజన దళిత సామాజిక వర్గ ప్రజలు ముఖ్యముగా మాల మాదిగలు ఒక్కటై బిఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, నాగర్ కర్నూల్ పార్లమెంట్ ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో గోరటి సూరి మాట్లాడుతూ.. అగ్రవర్ణాలు అనుకుంటే రెడ్డి, దొర తేడా లేకుండా రాజకీయంగా ఏ పార్టీలో ఉన్న వాళ్ళు అనుకున్న వ్యక్తిని గెలిపించుకుంటారని, అలాగే మాల మాదిగలం మన మంతా ఒక్కటై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను గెలిపించుకోవాలని సదాశయంతో కోరారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లురవి గతంలో రెండు సార్లు పార్లమెంటుకు ఎన్నికై, మన నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గంలోని ఏ ప్రాంతాన్ని కూడా ఒక్క అభివృద్ధి పనిని చేయలేదని, ఆవేదన వ్యక్తం చేశారు. మల్లు రవి, మాల అయినప్పటికీ మాలలు మల్లు రవికి ఓట్లు వేయొద్దని, అలాగే బిజెపి అభ్యర్థి భరత ప్రసాద్ కు మాదిగలు ఓటు వేయవద్దన్నారు. ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. బిజెపి పార్టీ భారత రాజ్యాంగాన్ని మార్చి దళితులను సామాజికంగా దూరం పెట్టి, చంపేస్తుందని పేర్కొన్నారు. స్థానికుడు మంచివాడు, అందరివాడు విద్య వైద్యం చక్కబెట్టేవాడు, ప్రపంచ చిత్రములో నాగర్ కర్నూల్ పార్లమెంటును మొదటి స్థానంలో నిలిపే దమ్ము ధైర్యం గల ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రత్యేకంగా మాల మాదిగలను కోరారు.

మన ఇసుక.. వాహనం ఎక్కడ..?

అమలు కానీ ఎమ్మెల్యే మాట, స్పందించని అధికారులు

నవతెలంగాణ - ఉప్పునుంతల

ఉప్పునుంతల మండలం పలు గ్రామాలలో ప్రజలు ముఖ్యంగా రైతులు వ్యవసాయ పనులు ముగించుకొని పంట మీద వచ్చిన లాభాన్ని లేదా అప్పు చేసి వేసవికాలంలో వ్యవసాయ పనులు లేకపోవడంతో ఇంటి నిర్మాణం పై ఎంతోకొంత నివాస గృహాలకు నిర్మాణాలకు ఉపయోగిస్తుంటారు. కాగా ఇప్పుడు ఉన్న పరిస్థితులలో ఇసుక రవాణా ఒక్కసారిగా ఉప్పునుంతల మండలం పరిధిలో దుందుభి వాగు నుండి గత 30 రోజుల నుండి ఇసుక రవాణా ఆగిపోవడంతో మారుమూల గ్రామాలలో గృహ నిర్మాణాలు నిర్మించుకునే పేదలకు భారంగా మారింది. ఇదే ఆసరాగా చేసుకొని ఇసుక మాఫియా ఒక్కసారిగా ఒక్క ఇసుక ట్రాక్టర్ కు 7000 నుండి 8 వేల వరకు విక్రయిస్తూ అమ్మకాలు జరిపారు. ఇసుక కొరత తీవ్రంగా ఏర్పడి అరుదుగా బంగారమైందని పలువురు బహిర్గతంగా ఆరోపిస్తున్నారు. కొన్ని గ్రామాలలో నూతనంగా ఈజీఎస్ నిధుల కింద మంజూరైన సిసి రోడ్లు ఇసుక రవాణా అనుమతి లేక డస్ట్, నాణ్యతలేని ఇసుకను కూడా సిసి రోడ్లకు ఉపయోగించారని గ్రామస్తుల నుండి పది కాలాలపాటు ఉండటం అనుమానమే అన్నట్లు విమర్శలు వినిపించాయి. ఇది నూతనంగా ఏర్పడ్డ ప్రభుత్వానికి ఒక మచ్చగా ఉంది అన్నట్లు పలువురు ఆరోపించారు. ఇసుక రవాణా అనుమతించి ఇసుక నిబంధనలు అమలు అయ్యేలా మైనింగ్ సంబంధిత శాఖ అధికారులు, పాలకులు స్పందించి ఇసుక రవాణా గ్రామాల్లో నివసించే గృహ నిర్మాణ వినియోగదారులకు అందుబాటులోకి తేవాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

ఇసుక లేకపోవడం కారణం

మేస్త్రీల కిందికి పారపనిగా కూలికి వెళుండేవాడిని ఒక రోజుకు చొప్పున కూలి 600 రూపాయలు ఇచ్చేవారు.కారణం ఇసుక లేకపోవడం.

- లేబర్ ఇంజమూరి బాలరాజు,
రాయిచెడు గ్రామం

ఇసుక అనుమతులు ఇచ్చి ఆదుకోవాలి

గ్రామాలలో ఇంటి నిర్మాణ పనులు చేసుకునే ప్రజలకు నెల రోజులుగా ఇసుక కొరత ఏర్పడి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు పాలకులు స్పందించి ఇంటి నిర్మాణం పనులకుఅవసరమయ్యే అంత ఇసుక అనుమతులు ఇచ్చి ఆదుకోవాలి

చింతల నాగరాజు.
- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి

పనులు నిలిచాయి బతికేది ఎట్లా..

నేను వివిధ గ్రామాలలో ఇంటి నిర్మాణాలు పట్టుకొని మేస్త్రిగా ఇంటి కట్టడాలు చేపడుతూ జీవనోపాధి కొనసాగుతున్న పలు గ్రామాలలో ఇసుక లేక నిర్మాణ పనులు ఆగాయి

- తాపీమేస్త్రి నిరంజన్,
అయ్యవారిపల్లి గ్రామం

ఇసుక లేక ఇబ్బంది పడుతున్నాం

ఇంటి గోడలు కట్టుకున్న ఇంటికి ప్లాస్టిగ్ కొరకు దొడ్డుమాలు, దుబారా చెయ్యడానికి 5 ట్రాక్టర్ల ఇసుక అవసరం ఉంది తక్కువ ధరకు దొరికిన కొనుక్కొని ఇంటి మరమ్మతులు పూర్తి చేసుకునే వాళ్ళం. కానీ ఇసుక లేక ఇబ్బంది పడుతున్నాం

- మహిళా గృహిణి ఇంజమూరి లక్ష్మమ్మ,రాయిచెడ్

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DIST & SESSIONS JUDGE AT: WANAPARTHY
A.S.NO.29 OF 2023

BETWEEN:
Palla Sreenivasulu S/o Yagna Narayana
...Appellant/Defendant No.2
AND
Palla Suresh @ Palla Surveshwar Sharma & others
...Respondents/Plaintiff &D3.4

NOTICE

TO
1.Palla Suresh @ Palla Surveshwar Sharma S/o Laxminarayana
Age 48 years Occ: Purohit R/o H.No: 6-94, Sagar Colony Street, Srinivasapuram village of Wanaparthy Town
...Respondent NO.1/ Plaintiff

Take Notice that the above named Appellant filed an Appeal under Order 41 Rule 1 C.P.C. Read With Section 96 C.P.C.against the Judgment and Decree Dt: 18-08-2023 passed in O.S.No.08/2016 on the file of Hon'ble Senior Civil Judge, Wanaparthy before the aforesaid Hon'ble Court.. The Appeal is posted **to 25-4-2024** for your appearance. Therefore, you are hereby asked to appear **on 25th April, 2024 at 10-30 AM** before the aforesaid court either in person or through counsel and submit your reply. Failing which the matter will be heard and exparte orders will be passed.

//BY ORDER OF THE COURT//
P.VENKATESHWAR RAO
K.Vijaya Bhaskar
Advocates
H.NO.13-23-134 Flat No. 401, Sony Sai Residency, T.Nagar, Kothapet, Hyderabad-35

3
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
శనివారం | ఏప్రిల్ 13, 2024 | www.navatelangana.com



పోలింగ్ కేంద్రాలను సందర్శన

నవతెలంగాణ- కందనూలు

త్వరలో జరగబోయే నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎన్నికలకు పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని లింగాల, అమ్రాబాద్ మండలాల్లోని ఫరహాబాద్, కుడిచింతల బయలు, సార్లపల్లి గ్రామాల పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. తాగునీరు, ఫర్నీచర్, మరుగుదొడ్లు సమకూర్చాలన్నారు. చెంచుపెంటల్లో మొదటిసారి గత అసెంబ్లీ ఎన్నికల్లో నిర్వహించిన పోలింగ్ కేంద్రాలను ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఓటర్లకు ఇబ్బందులు తలెత్తకుండా ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించేలా వసతులను కల్పించాలని కలెక్టర్ ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. ఆయన వెంట అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఓటు అమ్ముకుంటే భవిష్యత్తు అంధకారం



నవతెలంగాణ -కల్వకుర్తి

పార్లమెంటు ఎన్నికలలో నిజాయితీగా ఓటు వేయకుండా నోటుకు ఓటు అమ్ముకుంటే భవిష్యత్తు అంధకారం అవుతుందని జై భారత్ జాతీయ కార్యదర్శి లోక్‌నాథ్ అన్నారు. పట్టణంలోని మహబూబ్‌నగర్ చౌరస్తాలో శుక్రవారం ప్రజలకు ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభ్యర్థి గుణగణాలు చూసి ఓటు వేయాలని, డబ్బులకు, మద్యానికి అమ్ముడపోయి ఓటు వేస్తే మన పిల్లల భవిష్యత్తు అంధకారం అవుతుందన్నారు. మన ఓట్లతో గెలిచి గజ దొంగలుగా మారి దేశాన్ని దోచుకుంటున్నారని, అలాంటి వారికి ఓటు అనే ఆయుధం ద్వారా తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఒక్కసారి మోసపోయి ఓటు వేస్తే ఐదు సంవత్సరాలు అనుభవించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఓటు అమ్ముకుంటే బ్రతికి ఉన్న చచ్చిన శవంతో సమానం అనే గోడపత్రికలను వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మేశ్వర్, సత్యనారాయణ ఉన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష

నవతెలంగాణ -కల్వకుర్తి

మద్యం సేవించి వాహనాలు నడిపిన ఇద్దరి వ్యక్తులకు కల్వకుర్తి న్యాయమూర్తి జైలు శిక్ష విధించారు. ఇటీవల వాహనాల తనిఖీలు చేస్తున్న సమయంలో మద్యం సేవించిన వ్యక్తులపై పోలీసులు కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచగా స్థానిక న్యాయమూర్తి కావ్య గడ్డం శ్రీనివాసులు అనే వ్యక్తికి మూడు రోజుల జైలు శిక్ష, శివ ప్రసాద్ అనే వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్ష విధించినట్లు స్థానిక ఎస్సై మాధవరెడ్డి తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్లే అధిక ప్రమాదాలు అవుతున్నాయని ఈ విషయాన్ని వాహనదారులు గుర్తించాలని కోరారు. నెంబర్ ప్లేట్లు సక్రమంగా లేకుండా, వాహనానికి సంబంధించి పత్రాలు లేకుండా వాహనాలు నడిపితే వాటిని సీజ్ చేయడమే కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ప్రతిరోజు కల్వకుర్తి పట్టణంలో వాహనాల తనిఖీ కార్యక్రమం చేపడుతున్నట్లు చెప్పారు.

మసీద్ నిర్మాణ పనుల పరిశీలన



నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని వెన్నచర్ల గ్రామ మైనార్టీ నాయకుల కోసం నూతనంగా నిర్మిస్తున్న మజీద్‌ను ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ శుక్రవారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ, పురావాస్తు శాఖ, సంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు అండదండలు ఎల్లప్పుడూ ఉంటాయని అలాగే రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం పరంగా ముస్లిం సోదరలను అన్ని విధాలుగా ఆదుకుంటుందన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ యాదవ్, గ్రామ మాజీ వార్డ్ మెంబెర్ ఎం.డి. ఖాజా, ఎం.డి.సలీమ్, ఎం.డి.బడా కరీం, ఎం.డి.ఇంతియాజ్, ఎం.డి.కరీం పాషా, ఎం.డి.అలీం, ఎం.డి.ఖాజా, ఎం.డి.ఖాదర్, ముష్టిపల్లి మల్లేష్, ఇరుగు దిండ్ల మల్లేష్, ముచ్చపోతు శంకర్, చాకలి సలేశ్వరం తదితరులు పాల్గొన్నారు.

ప్రియుడి మోసానికి యువతి బలి



నవతెలంగాణ- కోడేరు

ప్రేమ పేరుతో పరిచయమైన యువకుడి మోసానికి యువతి ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని నాగులపల్లి తండాకు చెందిన మీటు నాయక్ కూతురు జ్యోతి(25) శుక్రవారం ఎవరు లేని సమయంలో ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం జ్యోతి గత కొన్నాళ్లుగా దిల్‌సుఖ్ నగర్‌లోని ఓ ఆస్పత్రిలో పనిచేస్తూ ఉండేది. అక్కడే సూర్యాపేట జిల్లా ఆత్మకూరుకు చెందిన ఓ యువకుడితో పరిచయం ఏర్పడి అది ప్రేమగా మారింది. దీంతో ప్రియుడు ప్రేమ చాటున మోసగించి మీ కుటుంబ సభ్యుల నుంచి డబ్బులు తేవాలంటూ వేధించడంతో మనస్థాపానికి గురై ఆత్మ కు పాల్పడినట్లు వారు తెలిపారు. మోసగించిన యువకుడిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

పట్టపగలే రెచ్చిపోతున్న దుండగులు



నవతెలంగాణ- పెంట్లవెల్లి

పెంట్లవెల్లిలో శుక్రవారం దుండగులు పట్టపగలే ఒంటి గంట సమయంలో ఇంట్లోకి దూరి దొంగతనాలకు పాల్పడుతున్నారు. పెంట్లవెల్లిలో స్థానికంగా ఉండేటటువంటి తాళ్ల ఎల్లమ్మ ఇంట్లో మధ్యాహ్నం సమయంలో ఎవరులేని సమయాన్ని చూసుకొని దుండగులు ఇంట్లోకి దూరి ఇంట్లో ఉన్నటువంటి బీరువాను పగలగొట్టి కొంత నగదును, బంగారాన్ని దోచుకున్నారు. కొంత సమయానికి ఇంటి దగ్గరికి చేరుకున్న తాళ్ల ఎల్లమ్మ, కుటుంబ సభ్యులు ఇంట్లో దొంగతనం జరిగిందని నిర్ధారించుకొని స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై రామన్ గౌడ్‌కు ఫిర్యాదు చేసి కేసు నమోదు చేశారు. దొంగతనం జరిగినటు వంటి స్థలానికి క్లూజ్ టీం చేరుకుని స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సై రామన్ గౌడ్ మాట్లాడుతూ త్వరలోనే దుండగులను పట్టుకొని శిక్షిస్తామని వారిపై కఠినమైనటువంటి చర్యలు తీసుకుంటామని అన్నారు.

వర్షానికి తడిసిన ధాన్యం




నవతెలంగాణ-తిమ్మాజిపేట

మండలంలోని వివిధ గ్రామాలలో శుక్రవారం కురిసిన వర్షానికి అక్కడక్కడ కల్లాలు, రోడ్లపై ఆరబెట్టిన వరి, మొక్కజొన్న పంట తడిసి ముద్దయ్యాయి. నేరాల పల్లిలో మరీ ఎక్కువగా వర్షం రావడంతో మారేపల్లికి చెందిన మధుసూదన్ రెడ్డి మొక్కజొన్న పంట వర్షానికి కొట్టుకుపోయింది. మధుసూదన్ రెడ్డి రెండు ఎకరాలు మొక్కజొన్న సాగు చేయగా 80 క్వింటాల వరకు పంట పండింది. దీంతో అతను రెండు రోజులుగా మారేపల్లి, నేరాలపల్లి మధ్యలో ఉన్న రహదారిపై పంటను ఆరబెట్టగా శుక్ర వారం కురిసిన వర్షానికి మొత్తం తడిసి ముద్దయ్యాయి. వర్షం ఎక్కువగా రావడంతో నీళ్లలో మొక్కజొన్న పంట కొట్టుకుపోయింది. ఆరుగాలం కష్టపడి పంట చేతికి రావడంతో వర్షానికి కొట్టుకపోవ డంతో రైతు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని వారు కోరారు.

ఆశయ సాధనలో.. అలుపెరుగని అంబేద్కర్

- బాల్యంలోని బాధలే స్ఫూర్తి
- విశ్వ జ్ఞాని.. బహు విద్యా జిజ్ఞాసి
- ఆర్థిక సామాజిక రాజకీయ సంఘసంస్కర్త
- భారత రాజ్యాంగ నిర్మాత
- ఓటు హక్కుతో సామాజిక సమానత్వం
- మనువాద పాలన తెచ్చేందుకు కుట్ర





నవతెలంగాణ-బల్మూరు

భీమ్ రావ్ రాంజీ అంబేద్కర్ 14 ఏప్రిల్ 1891న జన్మించారు. అప్పటి పరిస్థితుల్లో తాను బడికి వెళ్లే వయసు లో చిన్నతనంలోనే ఎన్నో బాధలు స్వయంగా అనుభవించారు. చదువుకోవాలని అత్యంత ఆకాంక్ష ఉన్నప్పటికీ, చదువుకు దూరం చేసేందుకు ఎందరో ఎన్నో రకాలుగా ఈసడింపులు, వేధింపులు చేసేవారు. కులం పేరుతో దూర ముంచి, అంటరాదు ముట్టుకో రాదంటూ.. అయినా మీకెందుకు చదువులంటూ ఎందరెంత మనసు కష్టపెట్టిన మౌనంతో భరించి చదువునే లక్ష్యం చేసుకున్నాడు. మొక్కవోని ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాడు. చిన్నతనంలోనే చదువు ను లక్ష్యం చేసుకున్నారు. అందుకే అంతటి పట్టుదల కాబోలు అంటూ నేటికీ విద్యా అభిమానులు చర్చించుకుం టున్నారు. అవాంతరాలను అధిగమిస్తూ విద్య ప్రమాణాల ను మెరుగు పరుచుకుంటూ చదువులో ముందుకు సాగుతు న్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ముంబై విశ్వవిద్యాలయంలో బీఏ, కొలంబియా విశ్వ విద్యాలయంలో ఎంఏపీహెచ్‌డీ, లండన్ విశ్వవిద్యాలయంలో డీఎస్‌సీ, గ్రేస్ ఇన్ ఏ బార్ ఎట్ లా, ఎల్ఎల్‌డీ పూర్తి చేశారు. 8 భాషల్లో ప్రావీణ్యంతో పాటు తదనంతరం విశ్వ విద్యానిగా గుర్తింపు పొందారు. విద్యావే త్తగా, రాజకీయ నాయకుడిగా, సంఘ సం స్కర్తగా మానవ మనుగడకు నూతన విషయాలను గుర్తించడం వంటి విషయాల్లో ముందున్నారు. 1917లో స్వదేశానికి డాక్టర్ అంబేద్కర్‌గా వచ్చారు. 27 ఏళ్ల వయసులోని ఒక దళితుడు గొప్ప విద్యావేత్తగా పేరు సంపాదించడం పట్ల ఆనాటి అగ్ర వర్ణాల వారు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. మహా రాజా శాయాజీ రావు సంస్థానంలో సైనిక కార్యదర్శిగా చేరారు. అక్కడ కూడా అంటరానితనం ఆయనను వెంటాడింది. సాహూ మహా రాజు సహకారంతో 'మూక నాయక్' పత్రికకు సంపాదక త్వం వహించారు. తదనంతర కాలంలో 1927లో మహద్ దళితుల మహాసభ ఆయన ఆధ్వర్యంలో నిర్వహిం చగా మహా రాష్ట్ర గుజరాత్ నుండి వేలాదిగా ప్రజలు తరలివచ్చారు. రాజ్యాంగ పరిషత్తు సభ్యుడుగా అంబేద్కర్ విశేష శ్రమ వహించి రాజ్యాంగం రచించడం ఆయన శేష జీవితంలో ప్రముఖమైన ఘట్టమని అప్పటి కేంద్ర మంత్రి టీటీ కృష్ణమా చారి పేర్కొన్నారు. రాజ్యాంగ రచన సంఘంలో నియమితులైన ఏడుగురిలో ఒకరు రాజీనామా చేయగా, ఒకరు మర ణించగా, మరొకరు అమెరికాకు వెళ్లిపోయారని, ఇంకొకరు రాష్ట్ర రాజకీయాల్లో నిమగ్నమైపో యారని, ఉన్న ఒక్కరిద్దరూ ఢిల్లీకి దూరంగా అందుబాటులో లేకుండా ఉన్నారని, అందు వల్ల రాజ్యాంగ రచనా భారం మొత్తం అంబేద్కర్ మోయాల్సి వచ్చిందని.. రాజ్యాంగం అత్యంత ప్రామాణికంగా.. సర్వోన్నత రాజ్యాంగంగా రూపొందించడం జరిగిందని పేర్కొన్నారు.

ప్రముఖ భారత న్యాయవాదిగా ఆర్థికవేత్తగా రాజకీయ ప్రముఖులుగా సంఘసంస్కర్తగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఎనలేని కృషి చేశారు. అంటరానితనం కుల నిర్మూలన కోసం రాజ్యాంగం లో అనేక విధాలుగా పాటు పోయినారు కేంద్ర న్యాయశాఖ మంత్రిగా రాజ్యాంగ శిల్పిగా ఆయన గుర్తించబడ్డారు దేశాని కి సర్వోత్కృష్ట చట్టం భారత రాజ్యాంగం ద్వారా భారతదే శానికి గణతంత్ర ప్రతిపత్తి వచ్చింది. 1950 జనవరి 26న సర్వసత్తాక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగ అవతరిం చింది. రాజ్యాంగంలో పొందుపరిచిన విధంగా వయోజ నులైన అందరికీ ఓటు హక్కు ద్వారా తమ ప్రజా ప్రతినిధు లు ఎన్నుకునే అవకాశం కల్పించడం జరిగిందని, అలాంటి మహోన్నతమైన భారత రాజ్యాంగాన్ని ఇటీవలి కాలంలో రాజ్యాంగాన్ని మార్చుదామంటూ.. మనువాదాన్ని మళ్లీ భారతదేశంలో రాజ్యం ఏలేలా కుట్రలు చేస్తున్నారని పలువు రు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

'కుల వివక్ష యథేచ్ఛగా విస్తృత చలామణిలో ఉండి.. మూతికి ముంత ముడ్డికి చీపురు కట్టించి.. పంచములంటూ రాత కర్మల, పాప పుణ్యాల గోల ప్రముఖంగా ఉన్న ఆ రోజుల్లో..! చూసిన కళ్ళను పీకేసి, విన్న చెవులలో సీసం పోసి, మాట్లాడిన నాలుకను కోసేసి.. అస్పృశ్యులు అంటరాని వారంటూ పెట్రేగిన మనుధర్మం రాజ్యమేలుతున్న ఆ రోజుల్లో..! చావు పుట్టుకలు మనుషులందరికీ ఒక్కటే.. మనుషులంతా ఒక్కటే అని చాటి చెప్పేందుకు తన వంతు ఎంతగానో కృషి చేసిన వారిలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ తన ఆశయ సాధనలో, అలుపెరుగక పోరాడిన భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఏప్రిల్ 14 జయంతి సందర్భంగా కథనం.

భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ తన ఆశయ సాధన కోసం రాజీలేని పోరాటం తన జీవితంలో కొనసాగించారని, స్వార్థపరమైన, కుటుంబ పరమైన లాభాపేక్షపరమైన ఎటువంటి ఆలోచనలకు తాగు లేకుండా మహోన్నత వ్యక్తిగా అంబేద్కర్ తన ఆశయాలను కొనసాగించారని రాజ్యాంగాన్ని మార్చేందుకు జరుగుతున్న కుట్రలను తిప్పికొట్టేందుకు ఏకతాటిపై ప్రజలు నిలబడి మనువాదానికి వ్యతిరేకంగా పోరాడాలని పలువురు కోరుతున్నారు.

పట్టపగలే వెలుగుతున్న వీధిలైట్లు

- పట్టించుకోని అధికారులు
- వృథా అవుతున్న విద్యుత్

నవతెలంగాణ - తాడూర్

మండలంలోని ఐతోల్‌తో పాటు ఆయా గ్రామాల్లో ఉన్న వీధిలైట్లకు ఆన్ ఆఫ్ స్విచ్లు లేక రోజు వేసిన వీధి లైట్లు కాలిపోయేంత వరకు అలాగే ఉండడం వల్ల కరెంటు బిల్లులు లక్షల్లో పేరుకుపోయి గ్రామ పంచాయతీకి వచ్చే నిధులు కరెంటు బిల్లులు కట్టడానికే సరిపోడంలేదు దీంతో గ్రామాల్లోని అభివృద్ధి కుంటు పడిపోతుందని మండల వాసులు వాపోతున్నారు. దీనికి కారణం గ్రామ అధికారుల నిర్లక్ష్యం వేసిన లైట్లు ఆఫ్ చేసేవారు లేక పగలు రాత్రి అనే తేడా లేకుండా వీదిలైట్లు వెలగడం వల్ల కరెంటు బిల్లులు తడిసి మోపెడవుతున్నాయి ఒక వైపు లక్షల్లో బిల్లులు వస్తున్నాయి కరెంటు ఆదా చేయాలనే కనీస ధర్మాన్ని పాటించడం లేదు. లక్షల్లో బిల్లులు వేస్తున్నారంటూ.. విద్యుత్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న వారు గ్రామాల్లో విద్యుత్ దీపాలు వెలుగుతున్న పట్టించుకోవడం లేదు. మండలంలో ఆయా గ్రామాల్లో వీధిలైట్లు పట్టపగలే వెలుగుతున్నాయి పంచాయతీల్లో రాత్రి పూట వేస్తున్న లైట్లు తెల్లవారగానే ఆర్పివేయలేక పోతున్నారు ఆన్ ఆఫ్ స్విచ్లు ఏర్పాటు లేకపోవడంతో పగలే వెలుగుతున్న వీది లైటు పంచాయతీల నిర్లక్ష్యంగా కారణంగా లైట్లు వెలుగుతూనే ఉన్నాయి వేదికలపై ఇందనాన్ని ఆదా చేయాలని ఉపన్యాసాలు ఇచ్చే అధికారులు పాలకుల కళ్ళ ముందే కరెంటు వెలుగుతున్నా పట్టించుకోవడం లేదు. ఈ కారణాలతో మండలంలోని గ్రామ పంచాయతీలకు లక్షల్లో బకాయి బిల్లులు వచ్చాయి. కరెంటు మాత్రం ఆదా చేయలేక పోతున్నారు. విద్యుత్ అధికారులు స్పందించి గ్రామ పంచాయతీలపై ఒత్తిడి తెచ్చి వీధి లైట్ల కోసం ఏర్పాటు చేసిన కరెంటును ఆదా చేయాలని ప్రజలు కోరుతున్నారు.





బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ - ఊరుకొండ

ఊరుకొండ మాజీ సర్పంచ్ ఎన్నెడ్ల నిర్మలమ్మ భర్త జంగారెడ్డి గత నెల 5న బోయిన్ పల్లి గ్రామ శివారులో 167 జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. శుక్రవారం ఊరుకొండ మండల కేంద్రానికి చేరుకున్న స్థానిక ఎమ్మెల్యే జనంపల్లి అనిల్ రెడ్డి మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నిర్మలమ్మ కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ పరంగా, ప్రభుత్వపరంగా అన్నివేళలా అండగా ఉండి ఆదుకుంటామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మగోని వెంకటయ్య గౌడ్, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యావ నిఖిల్ రెడ్డి, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు శేఖర్ గౌడ్, మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి, కంఠం విజయ్, శ్రీధర్ రెడ్డి, ప్రకాష్ గుప్తా, సహదేవ్, వహీదోద్దీన్, దుబ్బ మల్లేష్, కృష్ణయ్య, ఆరిఫ్, గణేష్, రఫీక్, దయాకర్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మల్లు రవి ఎన్నికల ప్రచారం ప్రారంభం





నవతెలంగాణ -అచ్చంపేట

పదర మండలం మద్దిమడుగు పుణ్యక్షేత్రమైన శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి దేవాలయం ఎమ్మెల్యే వంశీకృష్ణ, కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవిలు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పార్లమెంటు ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. మద్దిమడుగు, మారేడుకు ఇప్పలపల్లి, చెన్నంపల్లి, చిట్లంగుంట్ల గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గతంలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పరిధిలో రెండు పర్యాయాలు ఎంపీగా పనిచేసిన నల్లమల్ల ప్రజలకు చాలా సుపరిచితులు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత అయినటువంటి డాక్టర్ మల్లు రవి నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానానికి ఎంపీ అభ్యర్థిగా బరిలో ఉంటున్నారు. కావున వచ్చే ఎన్నికల్లో అచ్చంపేట నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో మెజార్టీ వచ్చే విధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు విచ్చేయాలని పిలుపునిచ్చారు. మల్లు రావు గెలుపుతో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పరిధిలో నిజాంపేట నియోజకవర్గమని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మల్లు రవి గెలుపుతో నదిపై బ్రిడ్జ్, మద్దిమడుగు ఇప్పలపల్లి ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి సాగునీరు, త్రాగునీరు సమస్యను, నెట్‌వర్క్ సమస్యను గెలిచిన మూడు నెలల్లోనే పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. ఇక్కడ మల్లు రవి గెలుపుతో కేంద్రంలో భావి భారత యువ నాయకుడు రాహుల్ గాంధీ ప్రధానిగా ఈ దేశాన్ని ప్రజాస్వామ్యాన్ని రక్షిస్తాడు. నాగర్కర్నూల్ నుంచి మల్లు రవిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

గుడిబండలో గుప్తనిధుల తవ్వకాలు

నవతెలంగాణ-బల్మూరు

మండల పరిధిలోని కొండనాగుల గ్రామానికి సమీపంలో గుడిబండ గ్రామ పెద్ద గుడిబండ రామ లింగేశ్వర స్వామి ఆలయంలో గురు వారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు గుప్తనిధుల కోసం తవ్వకాలు జరిపినట్లు గతంలో తవ్వకాలు గుర్తుతెలియని దుండగులు జరిపారని గ్రామస్తులు సీసీ కెమె రాలను ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాలను కట్ చేసి గుప్త నిధులను కోసం తవ్వ కాలు జరిపినట్లు గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమే గ్రామస్తులు దేవాలయ కమిటీ వారు పోలీసులకు ఎలాంటి ఫిర్యాదు చేయలేదని తెలిపారు.





14న పార్లమెంట్ సమీక్ష సమావేశం

ఉప్పునుంతల : రాబోయే పార్లమెంట్ ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవిని గెలిపే లక్ష్యంగా ఈనెల 14న నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించే పార్లమెంటు సమీక్ష సమావేశాన్ని విజయవంతం చేయాలని యూత్ కాంగ్రెస్ జిల్లా అడ్మిన్ ఉపాధ్యక్షుడు వెల్టూరి రేణయ్య పిలుపునిచ్చాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల సమీక్షిస్తున్న సందర్భంలో డాక్టర్ మల్లు రవిని గెలుపే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ అభిమానులు, నాయకులు, కార్యకర్త, ముందుకు వెళ్లాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీలో అన్ని అనుబంధ సంఘాలు నాయకులు నిస్వార్థంగా పనిచేసి అత్యధిక మెజార్టీతో డాక్టర్ మల్లు రవిని గెలిపించాలని ఆయన పిలుపునిచ్చాడు. ఇందులో భాగంగాలోనే ఈనెల 14న డా.బిఆర్.అంబెడ్కర్ 133వ జయంతి పురస్కరించుకుని పార్లమెంట్ సమీక్ష సమావేశం నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధిలో ఆదివారం ఉదయం 10.30గంటలకు సాయి గార్డెన్‌లో నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి జూపల్లి కృష్ణారావు, శివసేన రెడ్డి తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అద్యక్షుడు, డా.మల్లు రవి పార్లమెంట్ అభ్యర్థి, చిన్నారెడ్డి ప్లానింగ్ కమిటీ వైస్ చైర్మన్, సంపత్ ఏఐసీసీ కార్యదర్శి, డా.వంశీకృష్ణ ఎమ్మెల్యే అచ్చంపేట, కసిరెడ్డి నారాయణ రెడ్డి ఎమ్మెల్యే కల్వకుర్తి, మేఘారెడ్డి ఎమ్మెల్యే వనపర్తి, రాజేశ్వర్ రెడ్డి ఎమ్మెల్యే నాగర్‌కర్నూల్, దామోదర్ రెడ్డి ఎమ్మెల్సీ, సరిత జడ్పీ చైర్మన్ గద్వాల, జగదీశ్వర్ రావు ఇరిగేషన్ చైర్మన్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఇంచార్జిలు, సురభి దీవెది, ఖలీద్ హహ్మద్, పార్లమెంట్ ఇంచార్జిలు, మెరుగు రమేష్ రెడ్డి, వంగ భాస్కర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా కమిటీ సభ్యులు హాజరవుతున్నారని, పార్లమెంట్ నియోజకవర్గంలో అన్ని నియోజకవర్గల యువజన కాంగ్రెస్ బాధ్యులు అధ్యక్షులు వర్కింగ్ ప్రెసిడెంట్లు మండల అధ్యక్షులు, మండల కమిటీ సభ్యులు, గ్రామ కమిటీ అధ్యక్షుడు, అందరూ ఈ పార్లమెంట్ సమీక్ష సమావేశాని విజయవంతం చేయాలని కోరారు. ప్రతి మండల అధ్యక్షుడు 50మందికి తగ్గకుండా యువజన కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు పాల్గొనే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చాడు.

పిడుగు పడి మహిళ మృతి



నవతెలంగాణ - ఉప్పునుంతల

నాగర్‌కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండలం తాడూర్ గ్రామానికి చెందిన వివాహిత రైతు మహిళా శుక్రవారం తన వ్యవసాయ పొలంలో పశువులకు నీరు తాపుతుండగా సాయంత్రం 4గంటలకు విచినా గాలి ఉరుములతో కూడిన వర్షానికి పిడుగు పాటుకు గురై మహిళ గుండమోని శ్యామలమ్మ(34) అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గుండమోని శ్యామలమ్మకు భర్త పర్వతాలు, ముగ్గురు కుమారులు అశోకు, నరేష్, యశ్వంత్ ఉన్నారు. సమాచారం తెలిసిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకొన్న రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వర్ రెడ్డి మృత దేహాన్ని పరిశీలించి కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దల సమక్షంలో పంచనామా నిర్వహించారు. మృతి చెందిన మహిళ కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరారు. గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

ఘనంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం



నవతెలంగాణ-తిమ్మాజీపేట

వేద పండితుల మంత్రోచ్చారణ భక్తుల హరినామ స్మరణ.. వందలాది భక్తుల మధ్య శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. మండలంలోని ఆవంచలో శుక్రవారం ఆలయ ధర్మకర్త మాజీ మంత్రి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ద్వితీయ వార్షిక బ్రహ్మోత్స వాలలో భాగంగా స్వామి కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వందలాది తరలివచ్చిన భక్తులు కళ్యాణాన్ని తిలకించారు. ఎమ్మెల్యే దంపతులు ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపారు. వీరికి ఆలయ కమి టీ ఆధ్వర్యంలో సన్మానించారు. ఆలయ ఆవరణంలో హోమాలు నిర్వహించారు. అంతకుముందు మేళ తాళాల మధ్య పట్టు వస్త్రాలు ఎమ్మెల్యే దంపతులు సమర్పించారు. ఎమ్మెల్యే దంపతులకు ఆలయ ధర్మకర్త మాజీ మంత్రి లక్ష్మారెడ్డి ఆలయ కమిటీ సభ్యులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులు గ్రామంలో ఉన్న ఏకశిలా గణపతి విగ్రహం దగ్గరికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చారు. కార్యక్రమంలో పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి పోతుగంటి భరత్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు వెంకట్రాంరెడ్డి, శ్రీనివా స్ బహదూర్, బాలరాజు, రవీందర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, మోహ నా చారి, నరేందర్ రెడ్డి, బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధి పనులు చేస్తుండగా కూలికి గాయాలు

నవతెలంగాణ-అయిజ



మండలంలోని సంకాపురంలో ఉపాధి పనులు చేస్తుండగా ఉపాధి కూలికి గాయాలైన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి ఉపాధి కూలీలు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఈడిగ ఈరన్న గౌడ్ రోజు మాదిరిగా పెద్దబావి చెక్ డ్యాం వద్ద జరుగుతున్న పూడి కతీత పనులకు వెళ్ళాడు. పనులు జరుగుతున్న ప్రదేశంలో మట్టి పెల్ల మీద నిలబడి పని చేస్తున్న క్రమంలో కాలుజారి కింద పడ్డాడు. దీంతో ఆయనకు రెండు చోట్ల కాలు విరగడం జరిగిందని తెలిపారు. విషయాన్ని క్షేత్ర సహాయకుడు ఉత్తనూరయ్య, సీనియర్ మేటీ నాగరాజు. టీఏ అశోక్‌కు సమాచారం ఇచ్చారు. దీంతో ఆయన సంఘటన స్థలాన్ని పరిశీలించి చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం కర్నూల్ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించినట్టు తెలిపారు. విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్టు అశోక్ తెలిపారు. ప్రభుత్వపరంగా ఈరన్నగౌడును ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

రైస్ మిల్ యజమానిపై నాన్ బెయిలబుల్ కేసు

- కలెక్టర్ కోయ శ్రీ హర్ష

నవతెలంగాణ- నారాయణపేట రూరల్



ప్రభుత్వం నిర్ణయించిన మేర సీఎంఆర్ బియ్యం ప్రభుత్వానికి అందజేయని ఓ రైస్‌మిల్ యజమానిపై నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేసినట్లు నారాయణపేట కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. నారాయణపేట జిల్లా ధన్వాడ మండల పరిధిలోని కొండా పూర్ గ్రామంలో గల సాయికృష్ణ రైస్ మిల్‌ను ఇటీవలే కలెక్టర్ కోయ శ్రీ హర్ష, జిల్లా అదనపు (రెవెన్యూ) కలెక్టర్ అశోక్ కుమార్‌తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో రైస్‌మిల్ యజమాని రాజేందర్ రెడ్డి ప్రభుత్వానికి అందజేయాల్సిన రూ.1.8 కోట్ల విలువగల సీఎంఆర్ బియ్యాన్ని పక్కదారి పట్టించినట్లు కలెక్టర్ గుర్తించారు. దీనిపై జిల్లా కలెక్టర్ రైస్‌మిల్ యజమానిపై ధన్వాడ పోలీస్ స్టేషన్‌లో సివిల్ సప్లై డీఎం దేవదాస్‌తో ఫిర్యాదు చేయించారు. ఈ మేరకు ధన్వాడ పోలీసులు రైస్‌మిల్ యజమాని రాజేందర్ రెడ్డిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి నాన్ బేయిలబుల్ కేసు నమోదు చేసినట్టు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని మిల్లర్లు ప్రభుత్వానికి నిర్దేశించిన మేర సీఎంఆర్ బియ్యం సరఫరా చేయకుండా పక్కదారి పట్టించినట్లు రుజువైతే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. ఖరీఫ్ 2023-24 సీఎంఆర్ నేటికీ ఇవ్వలేదని, ఖరీఫ్ 2023-24 సీఎంఆర్ పంపిణీ చేయనందుకు కేసులు నమోదు చేయడం జరుగుతుందని, రైస్ మిల్లర్లు సీఎంఆర్ డెలివరీలను వేగవంతం చేయాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు.

కష్టపడే కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

- మండల ఇన్‌ఛార్జి బంగ్లా లక్ష్మికాంత్ రెడ్డి

నవ తెలంగాణ- ఊట్కూర్

కష్టపడే కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని కాంగ్రెస్ పార్టీ మండల ఇన్చార్జి బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన ఉట్కూర్‌లో మాజీ సర్పంచ్ సూర్య ప్రకాశ్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శనివారం మధ్యాహ్నం 2గంటలకు మండల కేంద్రమైన ఊట్కూర్‌లోని పంచ మజీద్ ముందు కార్యకర్తల విస్తృత సమావేశం నిర్వహించన్నుట్లు ఆయన తెలిపారు. సమావేశంలో ముఖ్య అతిథులుగా మక్తల్ నియోజవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి, మహబూబ్‌నగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వంశీధర్ రెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కార్యకర్తలు అందరూ సమన్వయంతో కృషిచేసి మహబూబ్‌నగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వంశీధర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుని సత్తా చాటాలన్నారు. మండలంలో తాము తిరుగుతున్న సమయంలో ప్రతి గ్రామంలో ప్రజల స్పందన కాంగ్రెస్ వైపు ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలుచేసుకోవడానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. కొన్నిటికి ఇప్పటికే అమలయ్యాయని మరికొన్ని ఉన్నాయని అవి కూడా త్వరలో పూర్తి అవుతాయన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికీ ప్రజల పక్షాన ఉండి వారి సమస్యలను పరిష్కరించడంలో ముందుంటుందన్నారు. గత ప్రభుత్వం హాయంలో అభివృద్ధి అంతంత మాత్రంగానే జరిగిందని కాంగ్రెస్ హయాంలో పూర్తిస్థాయిలో గ్రామాలలో అభివృద్ధి పనులు జరుగుతాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 69 జీవో అమలు చేసి నారాయణపేట, కొడంగల్ ఎత్తిపోతల పథకం పనులు ప్రారంభమయ్యాయని 18 వేల నుండి 20వేల ఎకరాలు వరకు సాగు అవుతాయన్నారు.

ఉట్కూరు మండలంలో దశలవారీగా కాంగ్రెస్ హయంలో అభివృద్ధి పనులు చేసుకుంటూ ముందుకు వెళ్లడం జరుగు తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల మద్దతు ఉందన్నారు. నేడు జరిగే బహిరంగ సభలో దాదాపు 600 నుండి 700 మంది దాకా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్టు తెలిపారు కష్టపడిన ప్రతి కార్యకర్తకు పార్టీ ఎల్లప్పుడు అండ గా ఉండి సహాయ సహకారాలు



అందిస్తాదన్నారు. ఎంపీ అభ్యర్థి వంశీధర్ రెడ్డి ఉట్కూరు మండలానికి దత్త తీసుకొని అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని చెప్పిన విష యాన్ని గుర్తు చేశారు. ఎంపీ అభ్యర్థి వంశిధర్ రెడ్డి గెలుపు కోసం ప్రతి కార్యకర్త శక్తి వంచన లేకుండా కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ కార్యకర్తలను కంటి రెప్పల కాపాడు కుంటూ ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. అనం తరం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు విగ్నేశ్వర్ రెడ్డి, ఉట్కూరు మాజీ సర్పంచ్ సూర్య ప్రకాష్ రెడ్డి, పులి మామిడి మాజీ సర్పంచ్ సూరయ్య గౌడ్ మాట్లాడుతూ నేడు జరిగే బహిరం గ సభకు అధిక సంఖ్యలో కార్యకర్తలు ప్రజలు వచ్చేటట్లు చూడాల్సిన బాధ్యత తమ అందరిపై ఉందన్నారు. విస్తృత స్థాయి సమావేశం విజయవంతం చేయడానికి తమ వంతు కృషి చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మక్తల్ నియోజకవర్గం ఇన్చార్జి ధనరాజ్ కాంగ్రెస్ పార్టీ ఉట్కూర్ టౌన్ అధ్యక్షులు లింగం, ఉట్కూరు మండలం కాంగ్రెస్ నాయకులు కొక్కు శంకర్, అశోక్, మైనార్టీ నాయకులు అర్పత్ జలాల్, అజీమ్, పాల్గొన్నారు.

అమరుల త్యాగాలను స్మరించుకోవాలి

- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు

నవతెలంగాణ- ఉండవల్లి



సామాజిక సమస్యల పరిష్కారం కోసం పోరాడి అమరులైన వారి త్యాగాలను స్మరించుకోవాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ముందు కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి నాయకంటి పరుశురాముడు మూడవ వర్ధంతి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలేసి కుటుంబ సభ్యులతో సహా ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంటరానితనం, కుల వివాక్ష సామాజిక సమస్యల పరిష్కారం కోసం పరశురాముడు నిరంతరం పోరాటం చేశాడని గ్రామస్థాయి కార్యకర్త నుండి జిల్లాస్థాయికి ఎదిగిన నాయకుడని వారు అన్నారు. కేవీపీఎస్ ఉద్యమాల్లో పాల్గొని అనేక సమస్యలపైన పోరాటాలు చేసి ఉద్యమానికి ఊపిరి పోసారని కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ ఆయన మరణం కేవీపీఎస్ ప్రజాసంఘాల ఆధారానికి తీరనిలోటని వారు గుర్తు చేశారు. శ్రీశైలముంపుకు గురైన బాధితుల కోసం భూమిలేని వారికి భూములు ఇవ్వాలని త్రాగటం నుంచి షేర్‌పల్లికి రోడ్డు కావాలని ఎస్సీ కార్పొరేషన్ నుంచి రుణాలు ఇవ్వాలని ఇల్లు లేని వారికి ఇల్లు వాళ్ళని అనేక సమస్యలపైన పోరాటం చేయడం జరిగిందని, ఫలితంగా సమస్యలు పరిష్కారం జరిగాయని ఎవరన్నారు. నీతి నిజాయితీ నిబద్ధతకు పరశురాం ఆలోచన విధానం ఉండేదని వారన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి నరసింహ, పరుశరాములు భార్య హేమలత, వెంకటేష్, విక్రమ్, సుంకన్న దేవరాజు, రాంబాబు, నరసింహ, నరసింహ, ఆసన్న, స్థానికులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాల కళ నెరవేరేనా..?

- స్థానిక ఎమ్మెల్యే స్పందించాలి
- 2024-25 విద్యా సంవత్సరానికి మంజూరు చేయించాలి

నవతెలంగాణ-మరికల్

మరికల్ మండల కేంద్రానికి ప్రభుత్వ జూనియర్ కళాశాల లేక నిరుపేద విద్యార్థులు ఉన్నత చదువులు చదవలేక అర్ధాంతరంగా తమ చదువును మధ్యలోనే ఆపి వేస్తున్నారు. మరికల్ పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు నేటికీ కలగానే మిగిలింది. ఏటా మండలం నుంచి సుమారుగా 1200 మంది విద్యార్థులు పదో తరగతి ఉత్తీర్ణత అవుతున్నారు. మరికల్ పట్టణంలో ప్రభుత్వ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలు, ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాల, సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయ, సుమారుగా 6 ప్రైవేటు పాఠశాలలున్నాయి. మండలంలోని పెద్దచింతకుంట, కన్మనూరు గ్రామాలలో ఉన్నత పాఠశాలలున్నాయి. ప్రతి సంవత్సరం ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల నుంచి సుమారుగా 1200 మంది విద్యార్థులు పదో తరగతి ఉత్తీర్ణత అవుతున్నారు. మరికల్ పట్టణంలో ఎన్నో సంవత్సరాల నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాల లేకపోవడం వల్ల నిరుపేద విద్యార్థులు పదో తరగతి అనంతరం పై చదువులు చదవడానికి ఆర్థిక స్తోమత లేకపోవడం వల్ల అర్ధాంతరంగా చదువును నిలిపేస్తున్నారు. అదే ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉంటే నిరుపేద విద్యార్థులు సైతం ఇంటర్మీడియట్ విద్యను ఉచితంగా పొందవచ్చు. మరికల్ పట్టణం నారాయణపేట జిల్లాకు ముఖద్వారం, అలాగే ప్రధాన కూడలి ఇంతవరకు ప్రభుత్వ జూనియర్ కళాశాల లేకపోవడం ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యానికి నిదర్శనం. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే స్పందించి 2024-25 విద్యా సంవత్సరానికి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

- తెలంగాణ ప్రగతిశీల హమాలీ అండ్ రైస్ మిల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సి.వెంకటేష్

నవతెలంగాణ-మక్తల్



నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణ కేంద్రంలో బజారు హామాలీ కార్మికులు ఎఐటీయుసి నుండి ఐ ఎఫ్ టి యు సంఘం లో చేరారు. ఈ చేరిక సమావేశానికి హమాలి కార్మికుడు లక్ష్మణ్ అధ్యక్షత వహించగా ముఖ్య వక్తగా సి వెంకటేష్ తెలంగాణ ప్రగతిశీల హమాలీ అండ్ రైస్ మిల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు, వక్తలు గా ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు ఎస్ కిరణ్, ఎఐకెఎమ్ఎస్ జిల్లా అధ్యక్షులు భగవంతు, ఐ ఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు ఎ జీ భుట్టో, పి డి యస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు భాస్కర్ లు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా సి వెంకటేష్ తెలంగాణ ప్రగతిశీల హమాలీ అండ్ రైస్ మిల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులులి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్నటువంటి హమాలీ కార్మికులకు ప్రభుత్వం ఎలాంటి చట్టాలను అమలు చేయడం లేదని అన్నారు. హమాలి కార్మికులు ప్రమాదాల బారిన పడిన ఎలాంటి బీమా సౌకర్యాలు ఈ ప్రభుత్వాలు ఇవ్వలేదు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్నటువంటి గంజి ఆమాలీలు, బజార్ ఆమాలీలు, ఎఫ్సీఐ అమాలీలు, ట్రాన్స్పోర్ట్ అమాలీలు తదితరాలు జీవితాలు అగమ్య గోచరంగా ఉన్నాయని అన్నారు. కూలీ గిట్టుబాటు కాక అమాలి కార్మికుల కుటుంబాలు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బరువులు ఎత్తి వెన్నెముక సమిసిపోయి అనారోగ్యంతో ఆస్పత్రుల పాలవుతున్నారని వీరికి ఈఎస్ఐ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సందర్భంగా పాలకులు కార్మికులకు మాయ మాటలు చెప్పి ఓట్లు దండుకొని తదనంతరం కార్మికుల గురించి ఆలోచించడం మానివేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంపద సృష్టించే కార్మికుల పట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని అన్నారు. కార్మికుల కోసం ఉండాల్సిన ప్రభుత్వాలు యజమానుల వత్తాసు పలుకుతున్నాయని ద్వేషించారు. ఏఐటీయూసీ సంఘం నుండి ఐఎఫ్టియు సంఘంలోకి చేరినందుకు అమాలి కార్మికులను అభినందించారు. సంఘటితంగా సంఘ నాయకత్వం కింద కార్మికులు ముందుకు పోవాలని తమ సమస్యల పరిష్కారం కోసం పోరాట మార్గాన్నే అనుసరించి విజయం సాధించాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆనంద్, నాగప్ప, రాజు, మోహన్ రెడ్డి, స్కైలబ్, లక్ష్మణ్, అంజి,లతో పాటు 32 మంది కార్మికులు హాజరయ్యారు.

వడ్డెర సంఘం నూతన కమిటీలు ఎన్నిక

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండలంలోని మరికల్ గ్రామంలో వడ్డెర కుల బంధువుల సమక్షంలో మరియు పెద్దకొత్తపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో నూతన వడ్డెర సంఘం ఎన్నికలను నిర్వహించి నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల వడ్డెర సంఘం అధ్యక్షులు పసుపుల నరసింహ ఒక ప్రకటనలో తెలిపారు. మరికల్ గ్రామ అధ్యక్షునిగా పల్లపు సలేశ్వరం, ఉపాధ్యక్షులుగా ముధంగుల మల్లేష్ మరియు పల్లపు రాముడు, ప్రధాన కార్యదర్శిగా పల్లపు మల్లయ్య, కోశాధికారిగా వరికుప్పల బాబు సలహాదారులుగా పల్లపు రామలింగం, పల్లపు లింగస్వామి పల్లపు తిరుపతయ్యలను, గౌరవ అధ్యక్షునిగా పల్లపు వెంకటస్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పెద్దకొత్తపల్లి మండల వడ్డెర సంఘం నాయకులు అధ్యక్షులు పసుపుల నరసింహ, ఉపాధ్యక్షులు ఇరగదినుల మల్లేష్ ,దండగల మదిలేటి ,ప్రధాన కార్యదర్శి జెరుపట్టి రాజు, కోశాధికారి పల్లకి మల్లేష్, పాల్గొని మరికల్ గ్రామ వడ్డెర కుల సంఘం కుల సంఘం పెద్దలు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.

నక్కలపల్లిలో..

మండల పరిధిలోని నక్కలపల్లి గ్రామంలో వడ్డెర కుల బంధువుల సమక్షంలో నక్కలపల్లి గ్రామ వడ్డెర నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందని మండల వడ్డెర సంఘం అధ్యక్షులు పసుపులో నరసింహ ఒక ప్రకటనలో తెలిపారు. నక్కలపల్లి గ్రామ వడ్డెర సంఘం అధ్యక్షునిగా సంపంగి రామచంద్రయ్య ఉపాధ్యక్షుడిగా పసుపుల శంకర్, ప్రధాన కార్యదర్శిగా పసుపుల శాంతయ్య కోశాధికారిగా పసుపుల పరమేశ్వర్, సహాయక కార్యదర్శిగా పసుపుల రాజు లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని మండల వడ్డెర సంఘం అధ్యక్షులు నరసింహ తెలిపారు.. ఈ కార్యక్రమంలో మండల వడ్డెర సంఘం అధ్యక్షులు పసుపుల నరసింహ, ఉపాధ్యక్షులు దండుగల మద్దిలేటి, ఇరగ దిండ్ల మల్లేష్, ప్రధాన కార్యదర్శి జరుపటి రాజు, తదితరులు పాల్గొన్నారు.



ఓటర్ లిస్టులో పేరు లేని వారు పేరు నమోదు చేసుకోవాలి

- గ్రామపంచాయతీ సెక్రటరీ నాగశేషు

పెద్దకొత్తపల్లి : పెద్దకొత్తపల్లి ఆమ్లెట్ గ్రామమైన బాచారం గ్రామంలోని అర్హత కలిగిన వారు ఓటర్ లిస్ట్‌లో మీ యొక్క ఓటు ఉందొ, లేదో చూసుకొని ఓటర్ లిస్టులో పేరు లేని ఎడల మీసేవా లో దరఖాస్తు చేసుకోవాలని శుక్రవారం గ్రామపంచా యతీ సెక్రటరీ నాగశేషు ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఈ క్రింది వారితో పోలింగ్ భూతు వారీగా ఓటర్ లిస్ట్ ఉంటుందని వారి దగ్గరికి వెళ్లి ఓటరు ఓటర్ లిస్టు చూసుకోవాలని ఆయన కోరారు. 16వ పోలింగ్ భూతు- అంజమ్మ అంగన్వాడీ టీచర్, 17వ పోలింగ్ భూతు-ఖాజాబీ అంగన్వాడీ టీచర్, 18వ పోలింగ్ భూతు-శ్రీలతబాచారం అంగన్వాడీ టీచర్, 19వ పోలింగ్ భూతు-తయ్యబా కుర్వ గేరి అంగన్వాడీ టీచర్, 20వ పోలింగ్ భూతు- చంద్రయ్య గ్రామపంచాయతీ కారోబార్ వీరి దగ్గర ఓటర్ లిస్టులో ఉంటాయని వారిని సంప్రదించి అన్ని విషయాలు తెలుసుకుని ఓట్లు లేని వారు ఆన్లైన్లో ఎక్కించు కోవాలని సెక్రెటరీ నాగశేషు తెలిపారు.

సామాజిక ఉద్యమకారునికి పరామర్శ

పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని చంద్రకల్ గ్రామానికి చెందిన కవి, ఉద్యమకారుడు ఎదుటపల్లి కాశన్న ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందాడు. విషయం తెలిసిన జడ్పీటీసీ మేకల గౌరమ్మ చంద్రయ్య యాదవ్, చంద్రబండ తండా సర్పంచ్ రామ్ లాల్ నాయక్ ఇంటికి వెళ్లి శుక్రవారం పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

అనారోగ్య బాధితునికి ఆర్థిక సహాయం..

వెల్దండ : మండల పరిధిలోని తిమ్మినొనిపల్లి గ్రామానికి చెందిన ఎక్లాస్కాన్ పేట శివ ఊపిరితిత్తుల సమస్యతో బాధపడుతూ యెన్నం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. గ్రామస్తుల సమాచారం మేరకు తిమ్మినోనిపల్లి బీఆర్ఎస్ నాయకులు గండికోట రాజు శుక్రవారం ఆస్పత్రికి వెళ్లి శివ, అతని కుటుంబాన్ని పరామర్శించారు. ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం శివ వైద్య ఖర్చులకు రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

ఆలయ నిర్మాణానికి విరాళం..

వెల్దండ : మండల పరిధిలోని పోతుపల్లి గ్రామానికి చెందిన బోయినపల్లి లింగమయ్య గౌడ్ గ్రామంలో నిర్మిస్తున్న నూతన హనుమాన్ దేవాలయం నిర్మాణానికి రూ.20వేల విరాళం ఆలయ కమిటీ నిర్వాహకులకు శుక్రవారం అందజేశారు. ఆలయ నిర్మాణంలో భాగస్వాములను కావడం కోసమే ఆలయ నిర్మాణానికి విరాళం అందజేస్తున్నట్లు లింగయ్య గౌడ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటమ్మ , సత్య నారాయణ, వెంకటయ్య ఉన్నారు.

మెరుపులోని విద్యుత్ శక్తి-భూ ఆకర్షణ శక్తిల వల్ల విల్లా పెంట్ హౌస్ ముందు భాగం ద్వంసం

నవతెలంగాణ-నాగర్ కర్నూల్ రూరల్

నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో శుక్రవారం సాయంత్రం ఉరుము మెరుపులతో పడిన వర్షానికి మూడంతస్తుల ఓ భవనము పెంట్ హౌస్ ముందు భాగం కొంత విరిగిపడింది. వివరాల్లోకి వెళితే, జిల్లా కేంద్రంలోని మల్రన్న క్యాంటీన్ కు ఎదురుగా ఉన్న పాండు కిరాణా సూపర్ మార్కెట్ యజమాని ఇల్లు హౌసింగ్ బోర్డ్ కాలనీలో శ్రీ వెంకటేశ్వర దేవాలయ సమీపంలో ఉంది.

వాతావరణంలోని మార్పులతో శుక్రవారం సాయంత్రం ఉరుము మెరుపులతో కురిసిన వర్షం వల్ల, ఆకాశం నుండి మెరుపులతో కూడిన విద్యుశక్తి- భూ ఆకర్షణ శక్తిల రాపిడి మధ్య పాండు సూపర్ మార్కెట్ యజమాని (పాండు కుమార్) మూడంతస్తుల భవనపు పెంట్ హౌస్ ముందు భాగాన్ని పెద్ద శబ్దంతో విద్యుత్ మెరుపు తాకి కొన విరిగి కొంత భాగం కింద పడడం జరిగింది. ఆ సమయంలో అక్కడ ఎవరు లేకపోవడం చేత పెను ప్రమాదము తప్పినట్లు అయిందని పేర్కొన్నారు. పిడుగుపాటు శబ్దంతో కాలనీవాసులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారని, పెద్దగా భయంతో అరిచారని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ - అయిజ



అయిజ శుక్రవారం వెంకటాపూర్ స్టేజ్ వద్ద అక్రమంగా తరలివెళ్తున్న రేషన్‌బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. మధ్యాహ్నం 2గంటల సమయంలో మాందొడ్డి గ్రామం నుండి నాలుగున్నర క్వింటాళ్ల బియ్యం ఉన్నట్లు తెలిపారు. పీడీఎస్ రైస్ ఆటో నెంబర్ ఏపీ39 యూఎం7472లో తరలిస్తుండగా పట్టుకొని పరుశురామ్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేశామని ఎస్ఐ విజయ్ భాస్కర్ పేర్కొన్నారు.

బీఆర్ఎస్ సన్నాహక సమావేశం

నవతెలంగాణ- మాగనూర్

మాగనూరు, కృష్ణ ఉమ్మడి మండలాల సన్నాహక సమావేశం శనివారం ఉమ్మడి మాగనూర్, కిష్ణ మండలం హిందూపూర్ గ్రామంలో భాసవేశ్వరా కల్యాణ మంటపంలో నిర్వహిస్తున్నారు. కావున మక్తల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి అధ్యక్షతన జరుగును. అదేవిధంగా పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా రెండు మండలాల బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తల సన్నాహక సమావేశానికి మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యులు బీఆర్ఎస్ అభ్యర్థి మన్నే శ్రీనివాస్ రెడ్డి హాజరవుతున్నారు. వారితోపాటు మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, నిరంజన్ రెడ్డి, లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్యా యాదవ్, ఆలా వెంకటేశ్వర్ రెడ్డి, ఎస్.రాజేందర్ రెడ్డి, పాల్గొంటున్నారు. కావునా రెండు మండలాల బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొని ఈ సమావేశాన్ని విజవంతం చేయాలని మాగనూరు మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కే.ఎల్లారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా

నవతెలంగాణ- నారాయణపేట రూరల్



నారాయణపేట మున్సిపల్ వైస్ చైర్మెన్ హరి నారాయణ బట్టడ్ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. రాజీనామా పత్రాన్ని పట్టణ అధ్యక్షులు విజ య్ సాగర్‌కు శుక్రవారం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతు మున్సిపల్ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ నుండి గెలుపొంది వైస్ చైర్మెన్‌గా పదవి బాధ్యతలు స్వీకరించినట్లు తెలిపారు. వైస్ చైర్మన్‌గా ఉండి అధికారం లో ఉన్న కూడా తన వార్డులో ఎలాంటి అభివృద్ధి పనులు జరగలేదని, కక్షపూ రిత ధోరణి అవలంబిస్తున్నారని, తాను ఎన్నికలలో వార్డు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం లేదని, వార్డులో ఎలాంటి అభివృద్ధి పనులు జరగలేదని మనస్థాపం చెంది శుక్రవారం రాజీనామా పత్రాన్ని సమర్పించినట్లు తెలిపారు. ఏ పార్టీలో చేరే విషయాన్ని తెలుపలేదు.

కరాటే సమ్మర్ క్యాంప్



నవ తెలంగాణ-మక్తల్

డ్రాగన్ షోటో ఖాన్ కరాటే డు స్పోర్ట్స్ వారి ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా అధ్యక్షులు నహీముద్దీన్ వారి ఆధ్వర్యంలో కరాటే సమ్మర్ క్యాంప్ విషయాలపై చర్చించడం జరిగింది. వారు మాట్లాడుతూ నారాయణపేట, కోస్గి, మద్దూర్, మక్తల్ ప్రాంతాలలో వేసవి కరాటే శిబిరాలను తెరిచి విద్యార్థుల లోపల మనోధైర్యాన్ని నింపడానికి మనమందరము కూడా పిల్లలను తయారు చేయాల్సిందిగా సూచనలు సలహాలు తీసుకోవడం జరిగింది. కార్యక్రమంలో కరాటే వ్యవస్థాపకులు సలాం బిన్ ఉమర్, క్లబ్ సెక్రటరీ షేక్ అబ్దుల్ సలాం, క్లబ్ ఎగ్జామినర్ అమ్రేష్, కరాటే మాస్టర్స్ కే.అంజన్ ప్రసాద్, ఎండీ.సలీం, షైముద్దీన్, మూసీన్, తదితరులు పాల్గొన్నారు.

బూత్‌స్థాయి కార్యకర్తల సమావేశానికి బయలుదేరిన బీజేపీ నాయకులు

నవ తెలంగాణ-మక్తల్

పాలమూరులో బీజేపీ అభ్యర్థి డి.కే.అరుణమ్మ అధ్యక్షతన జరిగే పార్లమెంట్ బూత్‌స్థాయి కార్యకర్తల సమావేశానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బీ.కొండయ్య ఆధ్వర్యంలో పాలమూరుకు బయలుదేరిన బీజేపీ నాయకులు అలాగే బీ.కొండయ్య మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో, రాష్ట్రంలో మోది హవా నడుస్తుందని ప్రతి బూత్ అధ్యక్షులు కార్యకర్తలు బీజేపీ పథకాలు ప్రజలోపలికి తీసుకెళ్ళాలని గ్రామ పంచాయితీలో ప్రతి పథకం కేంద్ర ప్రభుత్వం ఇచ్చిందేనని గ్రామ స్థాయిలో ప్రస్తుతం ఇప్పటివరకు జరిగిన ప్రతి అభివృద్ధి నిధులు కేంద్ర ప్రభుత్వానిదేనని వీటన్నిటినీ పట్టణాలలో గ్రామాల్లో ప్రతి ఒక్కరూ గడప గడపకు తీసుకెళ్లి అరుణమ్మను భారీ మెజార్టీతో గెలిపించాలని బూత్ స్థాయి కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు కర్ని స్వామి ప్రతాప్ రెడ్డి, కల్లురి నాగప్ప, మండల అధ్యక్షులు చిట్యాల లక్ష్మణ్, కార్యదర్శులు నరేందర్, లింగం, శ్రీకాంత్, శ్రీనివాస్, ఆంజనేయులు, రాజగౌడ్, బీ.రాజు, తదితరులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలి'



నవ తెలంగాణ- ఊట్కూర్

కాంగ్రెస్ పార్టీ మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి వంశీధర్ రెడ్డిని సమంత కలిసి భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ మండల ఇన్చార్జి బంగ్లా లక్ష్మీ కాంత్ రెడ్డి అన్నారు. మండలం పరిధిలోని బిజ్వార్‌లో సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా అధ్యక్షుడు కిష్టా రెడ్డి డివిజన్ కార్యదర్శి, సలీం, పాతపల్లి మాజీ సర్పంచులు ఎర్రప్ప, అశోక్ పార్టీ కార్యాయంలో కలిసి కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చి, వంశీ చంద్ రెడ్డికు గెలుపులో మీరు మీ పార్టీ నాయకులు, కార్యకర్తలు భాగస్వాములు కావాలని ఆయన కోరారు. అదేవిదంగా బిజ్వార్ ఆవుసులోనిపల్లి, పెద్దజట్రం తదితర గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకుడు కార్యకర్తలతో కలిసి మాట్లాడి నేడు జరగబోయే మండల పార్టీ సమావేశానికి హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో పులిమామిడి మాజీ సర్పంచ్ చిన్న సూరయ్య గౌడ్ , సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అశోక్, పెద్ద బాలప్ప, నాగిరెడ్డి, వీరరాఘవ రెడ్డి, రమేష్ నర్వ సింగిల్ విండో మాజీ వైస్ చైర్మన్ బలరాంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

'అకారణంగా మంత్రి నిందించడం సరికాదు'

పెద్దకొత్తపల్లి : ఏదో భూతగా దాలను ఆసరాగా తీసుకొని మంత్రి జూపల్లి కృష్ణారావును తగాదాలోనికి తీసుకురావడం మంచి పద్ధతి కాదని ఇలాగే మరోసారి ప్రవర్తి స్తే తగిన బుద్ధి చెప్పడం జరుగుతుందని మాజీ ఎంపీటీసీ మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు దండు నరసింహ విలేకరులతో అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పరిధిలోని జొన్నలబొ గుడలో కొందరు వ్యక్తులు కుటుంబ సభ్యుల మధ్య తగాదాలు పెడుతూ వారి స్వార్థం కోసం ఎల్లో మీడియాను పిలిపించుకొని మంత్రిపై అసత్యపు ఆరోపణ లు చేయడం వారిని కించపరిచే విధంగా మాట్లాడడం సరైన పద్ధతి కాదని, ఇలాంటి సంఘటనలు పునరాగం అయితే మూల్యం చెల్లించుకోవడం జరుగు తుందని ఆయన హెచ్చరించారు. మీడియా కూడా వాస్తవాలను తెలుసుకొని వార్తలు యూట్యూబ్ ఛానల్లో పెట్టాలని లేనిపక్షంలో వారిపై కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, సమస్యలను కుటుంబ సభ్యులతో కూర్చుని మాట్లాడి పరిష్కరించాలని కానీ రాజకీయ జోక్యంతో మీడియా పనిచేయడం మీడియా లక్షణం కాదన్నారు. అదేవిధంగా బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ కూడా విషయాలు తెలుసుకోకుండ ట్విట్టర్‌లో పోస్ట్ చేయడం సరికాదని అది ఆయన విజ్ఞతకే విడిచిపెడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జొన్నలబోగుడ మాజీ ఎంపీటీసీలు బద్య నాయక్, దేవేందర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

